నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 30-8-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:24 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

చిన్న తరహా పరిశ్రమ
లన్నింటిని ప్రోత్సహించి యవసర మగుచో
మన్నికతో నిలబెట్టగ
సన్నుతు లిడెదను ప్రభుతకు సంతోషముతోన్

(ఆగష్టు 30 చిన్న తరహా పరిశ్రమల దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

ప్రజారోగ్య సమస్యల
పైన దృష్టి లోపం
ప్రభుత్వాలకుంటే అది
ప్రజలకు పెను శాపం
ఉచితాలు ఎన్నైనా
ఉన్నతంగా ఇస్తెనేమి
ఆరోగ్యం పడకవేస్తే
ఆర్థికంగా సునామి

-వేల్పుల నారాయణ
9440433475

క్రీడా పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.. మంత్రి పొన్నం

కరీంనగర్, ఆగష్టు 29 : కరీంనగర్ క్రీడా పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని, కోచ్‌లను నియమిస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. అంతకు ముందు కరీంనగర్ లోని స్పోర్ట్స్ పాఠశాలలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కరీంనగర్ లోని స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలకు ప్రభుత్వం నుంచి 25 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్టు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్ టి ఎల్ కింద చెరువుల్లో నాలాలపై అక్రమ నిర్మాణాలు చేపట్టిన కట్టడాలపై చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్రంలో హైడ్రాను ప్రతి జిల్లాలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ప్రభుత్వ చెరువులను భూములను ఆక్రమ కట్టడాలు చేపడితే ఎంతటి వారిపైనైనా చర్యలు తీసుకునేందుకు ఉపేక్షించదన్నారు. ఎంత వారినైనా ఉపేక్షించకుండా ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. రాష్ట్రంలో గంజాయిని సరఫరా చేస్తున్న వారిపై ప్రభుత్వం గట్టి చర్యలు చేపడుతున్నామని, గంజాయి నిర్మూలించేందుకు సరఫరా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి గంజాయిని రాష్ట్రంలో లేకుండా చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలలో ఈత కొలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రీడా పాఠశాలలో క్రీడాకారులకు అవసరమైన వివిధ రకాల ఆటవస్తువులను ఏర్పాటు చేయాలన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలకు చెందిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా క్రీడాకారులతో మమేకమైన మంత్రి వారి కావాల్సిన సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న పోషకాహారం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్రీడాకారులకు ట్రాక్‌సూట్‌తో పాటు స్పోర్ట్స్ షూలను అందజేశారు. ఈ సందర్భంగా క్రీడా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన యోగా, కరాటే, జిమ్నాస్టిక్స్ ఆకట్టుకున్నారు. ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ లోని స్పోర్ట్స్ పాఠశాలలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రపూల్ దేశయ్, మున్సిపల్ కమిషనర్ చాయత్ బాజ్‌పెయ్, అర్‌డిఓ మహేశ్వర్, డి.వై.ఎస్.ఓ శ్రీనివాస్ గౌడ్, క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ లీలాప్రసాద్ పాల్గొన్నారు.

31న పెద్దపల్లిలో ఉపముఖ్యమంత్రి భట్టి పర్యటన..

కరీంనగర్, ఆగష్టు 29 : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ నెల 31న (శనివారం) పెద్దపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 9.45 గంటలకు రామగుండం హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

ఉదయం 10 గంటల నుంచి 10:30 వరకు టిఎస్ జెన్ కో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ సైట్ సందర్శించనున్నారు. 10:30 నుంచి 10:45 వరకు గోదావరిఖని లో నిర్మించిన స్కిల్ సెంటర్ సెక్టార్ 2 ను ప్రారంభించి ఉదయం 10.45 నుంచి 11.30 వరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి, అమృత్ 2 నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనంతరం జవహర్లాల్ నెహ్రూ స్టేడియం లో నిర్వహించే బహిరంగ సభలో ప్రజలనుదేశించి ప్రసంగించనున్నారు.

11:30 నుంచి 12:30 వరకు సింగరేణి ఆర్జి 1 లోని మేడిపల్లి మినీ ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ సందరించి మధ్యాహ్నం 12.30 నుంచి 1.30 వరకు ఇల్లెందు అతిథి గృహంలో భోజనం చేసిన అనంతరం మంచి ర్యాల జిల్లా పర్యటనకు బయలు దేరుతారు. పెద్దపల్లి జిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన కోసం పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు.

తెలంగాణలో ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు.. ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

హైదరాబాద్, ఆగష్టు 29 : తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. తూర్పు మధ్య బంగాళాఖాతం, ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని.. పైకి వెళ్లేకొలది దక్షిణం వైపు వంగి ఉందని వాతావరణశాఖ తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ అల్పపీడనం రెండురోజులు పశ్చిమ, వాయువ్యం దిశగా ప్రయాణిస్తూ దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాలకు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది.

ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు ఖమ్మం, కొత్తూగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది.

నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. ఇక శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

హైడ్రా పేరుతో వసూళ్లు చేస్తే తాట తీస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- వసూళ్ల పాల్పడే వారిపై ఫోకస్
- ఎసిబి , విజిలెన్స్ అధికారులకు ఆదేశం
- ఏ ఒకర్ని వదలవద్దన్న ముఖ్యమంత్రి..

హైదరాబాద్, ఆగష్టు 29 : హైడ్రా పేరు చెప్పి భయపెట్టి.. బెదిరించి కొందరు కిందిస్థాయి అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని , వారి భరతం పట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.. కూల్చకుండా, కూలుస్తామని భయపెడుతూ కొందరు భారీగా వసూళ్లు చేస్తున్నారని తనకు అనేక ఫిర్యాదు అందాయని ఆయన పేర్కొన్నారు.. దీనిపై స్పందించిన రేవంత్ గతంలో ఇచ్చిన నోటీసులు, రెండు మూడేండ్ల కిందటి ఫిర్యాదులను అడ్డంగా పెట్టుకొని కొన్ని చోట్ల రెవిన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరు ఇటువంటి వసూళ్లకు పాల్పడినా తాట తీసుడే అన్ని హెచ్చరించారు కాగా, ఇలాంటి వసూళ్లకు పాల్పడే వారిపై ఫోకస్ పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించా రు..

నిబంధనలు అతిక్రమించవద్దు.. కూల్చివేతలపై సిఎస్ శాంతి కుమారి

- హైకోర్టు వ్యాఖ్యలతో జిల్లా కలెక్టర్లతో నేడు సమీక్ష
- చట్టపరమైన చిక్కులు లేకుండా ముందుకు.
- తొందరపాటు నిర్ణయాలు వద్దు..

హైదరాబాద్, ఆగష్టు 29 :హైదరాబాద్ నగర పరిధిలో చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై గత కొన్ని రోజులుగా రాష్ట్ర హై-కోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నేడు ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా,ఓ.ఆర్.ఆర్ పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో పాటు అన్ని ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైడ్రాకు అప్పగించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్టు తెలిపారు.

చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై రాష్ట్ర హై-కోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణంలోకి తీసుకుంటూ, ప్రభుత్వ స్థలాలు, చెరువులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకై హైడ్రాకు మరిన్ని అధికారాలను, నిబ్బందిని అప్పగించేందుకు చేపట్టాల్సిన చర్యలపై నేడు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశానికి ఇంటలీజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ అడ్వకెట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, ఎసిబి డైరెక్టర్ తరణ్ జోషి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ, చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపుపై ప్రస్తుతం నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీ, పురపాలక శాఖ, పంచాయితీ రాజ్, వాల్టా తదితర విభాగాలు వేర్వేరుగా నోటీసులు జారీ చేస్తున్నారని, దీనివల్ల ఒకరకమైన కన్ఫ్యూజన్ ఏర్పడుతోందని అభిప్రాయ పడ్డారు. దీనిని నివారించటానికి, ఓ.ఆర్.ఆర్.పరిధిలో అన్ని విధాలా ఆక్రమణల తొలగింపు నోటీసులను హైడ్రా ద్వారానే చేపట్టేందుకు విధి విధానాలు ఖరారు చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు.జీ.హెచ్,ఎంసీ, ల్యాండ్ ఏంక్రో చ్మెంట్ ఆక్ట్, ల్యాండ్ గ్రాబింగ్ ఆక్ట్, వాల్టా చట్టం, నీటిపారుదల శాఖ చట్టాల ద్వారా జారి చేసే అన్ని రకాల నోటీసులు, తొలగింపులన్నీ పూర్తిగా ఒకే విభాగం హైడ్రా పరిధిలోకి తేనున్నట్టు వివరించారు. హైడ్రాకు కావాల్సిన అదనపు అధికారులు, సిబ్బందిని త్వరలోనే కేటాయించనున్నట్టు తెలిపారు. ఎఫ్.టీ.ఎల్, నాలా ఎంక్రోచ్మెంట్, , ప్రభుత్వ ఖాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణ లను హైడ్రా పరిధిలోకి తేనున్నామని చెప్పారు. గండిపేట, హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జల మండలి నుండి హైడ్రా పరిధిలోకి తేనున్నామని వెల్లడించారు.

హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాటయ్యాయని, వీటిని మరింత బలోపేతం చేయాడానికి కావాల్సిన పోలీస్, సర్వే, నీటిపారుదల శాఖల నుండి అధికారులు, సిబ్బందిని త్వరితగతిన కేటాయించనున్నట్టు సి.ఎస్. తెలిపారు.ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి జిలా కలెక్టర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పౌత్రు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లు పాల్గొన్నారు.

ఇది ఇలా ఉంటే తమ భవనాలను కూల్చుతారనే ఆందోళనతో పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌లపై విచారణ జరిపిన న్యాయస్థానం, నిబంధనల మేరకు ముందుకు వెళ్లాలని హైడ్రాకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ రోజు భేటీ నిర్వహించారు.

కవితకు కెసిఆర్ ఆత్మీయ ఆశీర్వచనం

- ఎర్రవెల్లి ఫామ్ హౌజ్ కు వెళ్లిన కవిత
- తండ్రిని చూడగానే బావోద్వేగం?
- పది రోజుల పాటు తండ్రి వద్దే కవిత
- చూసేందుకు ఎవరు రావద్దని వినతి

హైదరాబాద్, ఆగష్టు 29 :ఎర్రవెల్లిలోని బిఆర్ఎస్ అధినేత, తండ్రి కేసీఆర్ ను ఎమ్మెల్సీ కవిత నేడు కలిశారు.. భర్త, కుమారుడితో కలిసి వచ్చిన అమెకు దిష్టి తీసి సిబ్బంది స్వాగతం పలికారు. కన్న బిడ్డను చూడగానే తండ్రి కేసీఆర్ భోవోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా కవిత తండ్రి పాదాలకు నమస్కరించింది. అనంతరం కవితను ఆప్యాయంగా అక్కున చేర్చుకుని కేసీఆర్ ఆశీర్వదించారు. దీంతో చాలాకాలం తర్వాత కేసీఆర్ మొహంలో ఉత్సాహం కపించించింది. ఇక అక్కడ అందర్ని కవిత పేరుపేరున పలకరించింది.. తాను జైలులో ఉన్నప్పుడు అండగా నిలిచిన నేతలకు కృతజ్ఞతలు తెలిపింది..

10 రోజులు తండ్రి వద్దే..

ఇది ఇలా ఉంటే మరోవైపు పది రోజుల పాటు ఎర్రవెల్లిలోని ఫాంహౌస్ లోనే విశ్రాంతి తీసుకుంటానని ఈ సందర్భంగా కవిత వెల్లడించారు. ఈ పది రోజులు తనను డిస్టర్బ్ చేయొద్దని, తనను కలిసేందుకు ఎవరూ రావొద్దని అభిమానులు, కార్యకర్తలకు కవిత విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో అభిమానులు సహకరించాలని కోరారు. పది రోజుల తర్వాత అందరికీ అందుబాటులో ఉంటానని చెప్పుకొచ్చారు. మరికాసేపట్లో కేసీఆర్‌తో కవిత భేటీ కానున్నారు.

హైడ్రాకు రూ.25 లక్షల ఎంపి నిధులు..

హైదరాబాద్, ఆగష్టు 29 : నగరంలో చెరువులు, కుంటలను ఆక్రమించి అక్రమ కట్టడాలకు తెర లేపిన అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తోంది హైడ్రా. అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న హైడ్రాకు మద్దతుగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ నిధులు అందజేశారు. ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ. 25 లక్షలు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ మాటాడుతూ, హైదరాబాద్ నగరంలోని చెరువులను కాపాడేందుకే సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లోని చెరువులన్నీ కబ్జాకు గురయ్యాయన్నారు. కనీసం ఒక్క చెరువును కూడా కాపాడలేకపోయారని విమర్శించారు. అక్రమ కట్టడాలు చేపట్టిన వారు ఎవరైనా హైడ్రా వదిలిపెట్టదని ఎంపీ వ్యాఖ్యానించారు. డ్రగ్స్ నివారణ విషయంలో కూడా సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. హైడ్రాను ఇతర జిల్లాలలో కూడా అమలు చేయాలనే వినతులు ప్రభుత్వానికి అందుతున్నాయని.. జిల్లాలకు హైడ్రా విస్తరించాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. హైడ్రాకు పూర్తి మద్దతు ఇస్తున్నామన్నారు.

గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భారీ బందోబస్తు

హైదరాబాద్, ఆగష్టు 29 :త్వరలో ప్రారంభం కానున్న గణేష్ వేడుకలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై.. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో రాచకొండ సీపీ సుధీర్ బాబు సమన్వయ సమావేశం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో గణేశ్ ఉత్సవ నిర్వాహకులు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

గణేష్ మండపాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని.. సీపీ స్పష్టం చేశారు. గణేష్ మండపంలో రోజంతా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని.. రాత్రి సమయంలో కనీసం ముగ్గురు ఉండేలా చూసుకోవాలని తెలిపారు.

భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేసేలా నిర్వహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వొద్దని సీపీ సూచించారు. ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని.. ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలు జరిగేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు.

గణేష్ విగ్రహాల ఏర్పాటుతో పాటు నిమజ్జనం.. ప్రణాళిక ప్రకారం జరిగేలా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని పోలీసు శాఖ కృషి చేస్తోందని.. అందుకు కమిటీల నిర్వాహకులు కూడా సహకరించాలని సీపీ సూచించారు. సమీపంలో ఉన్న చెరువు లేదా కుంటల లోతును బట్టి విగ్రహాల ఎత్తును నిర్ణయించి ఏర్పాటు చేయాలని సీపీ సూచించారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

అవసరమైన మేరకు అన్ని శాఖల అధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన బుక్ లెట్లను త్వరలోనే గణేశ్ ఉత్సవ నిర్వాహకులకు అందిస్తామని పేర్కొన్నారు. వీరందరితో కలిసి సమన్వయం చేసుకుంటూ శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు.

కొలనుపాక జైన దేవాలయంలో గవర్నర్ ప్రత్యేక పూజలు..

యాదాద్రి, ఆగష్టు 29 : రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొలనుపాక జైన దేవాలయాన్ని సందర్శించారు. గవర్నర్ కు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర స్వాగతం పలికారు.

కొలనుపాకలో శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో రాష్ట్ర గవర్నర్ స్వామివారిని దర్శించుకొని, అభిషేక పూజలో పాల్గొన్నారు.

వేద పండితులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో రాష్ట్ర గవర్నర్ కు స్వాగతం పలికారు. తొలుత దేవాలయం ముందు బతుకమ్మలు, బోనాలు, కోలాటాలతో మహిళలు స్వాగతం పలికారు.

వచ్చే నెలలో 15రోజులు బ్యాంకులకు సెలవు..

హైదరాబాద్, ఆగష్టు 29 :బ్యాంక్ సెలవుల కారణంగా లావాదేవీల విషయంలో ఖాతాదార్లు ఎలాంటి ఇబ్బంది పడకుండా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఖీఃఎ) ముందుగానే బ్యాంక్ సెలవుల జాబితాను విడుదల చేస్తుంది. కాగా, వచ్చే నెలలో (సెప్టెంబర్ 2024), వివిధ పండుగలు ద సందర్భాలు, రెండో శనివారం, నాలుగో శనివారం, ఆదివారాల కారణంగా బ్యాంక్‌లు మొత్తం 15 రోజులు పని చేయవు. బ్యాంక్ సెలవులు అన్ని రాష్ట్రాలకు ఒకేలా ఉండవు, ప్రాంతాన్ని బట్టి మారతాయి.

సెప్టెంబర్ 7న (శనివారం) వినాయక చవితి, ఆ వెంటనే ఆదివారం కావడంతో వరుసగా రెండు రోజులు బ్యాంకులకు సెలవు వచ్చింది.

ఇక 14వ తేదీన రెండో శనివారం, 15న ఆదివారం, 16న ఈద్ సందర్భంగా వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చాయి.

చిన్న పరిశ్రమలతో దేశానికి భారీ ప్రయోజనాలు !

(30 ఆగష్టు "జాతీయ చిన్న పరిశ్రమల దినం" సందర్భంగా)

దేశ సర్వతోముఖాభివృద్ధికి, పారిశ్రామిక ప్రగతికి చిన్న తరహా పరిశ్రమలు వెన్నెముకగా నిలవడంతో పాటు ఉద్యోగ ఉపాధుల కల్పనలో పెద్ద ఎత్తున దోహదపడుతున్నాయి. ఈ విషయాలను గ్రహించిన భారత ప్రభుత్వం 30 ఆగష్టు 2000న చిన్న తరహా పరిశ్రమలకు ఊతం ఇవ్వాలనే సదుద్దేశంతో సమగ్ర పాలసీ ప్యాకేజీని తీసుకురావడం జరిగింది. సమగ్ర దేశాభివృద్ధిలో సింహ భాగం తీసుకోవడంతో ఆ రోజుకు గుర్తుగా 2001 నుంచి ప్రతి ఏట 30 ఆగష్టు రోజున దేశవ్యాప్తంగా పౌర సమాజం, పరిశ్రమ వర్గాలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు 'జాతీయ చిన్న పరిశ్రమల దినం (నేషనల్ స్మాల్ ఇండస్ట్రీ డే)' పాటించడం ఆనవాయితీగా మారింది. దేశాభివృద్ధిలో చిన్న తరహా పరిశ్రమల పాత్రను కొనియాడడం, ప్రోత్సహించడం, ఆర్థిక సహాయం చేయడం, సఫల చిన్న పరిశ్రమల యాజమాన్యాలను సన్మానించడం, సూక్ష్మ/చిన్న/మధ్య తరహా పరిశ్రమలకు(ఎంఎస్ఎంఈ) చేయూతనివ్వడం, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం, ప్రజల్లో వీటి పట్ల అవగాహన పెంపొందించడం, కష్ట సమయాల్లో ఆదుకోవడం, వాటి అవసరాలను సింగిల్ విండో విధానంలో పరిష్కరించడం లాంటి ఉద్దేశాలను ప్రచారం చేసే వేదికగా 'జాతీయ చిన్న పరిశ్రమల దినం' ఉపయోగపడుతున్నది. పది కోట్లకు మించని పెట్టుబడులతో ప్రారంభమై, 50 కోట్లకు మించని వార్షిక ఆదాయాన్నిచ్చే పరిశ్రమలను చిన్న పరిశ్రమలు అని అంటాం.

యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఊపిరి:

నేడు అత్యంత భారీ పరిశ్రమలను నడుపుతున్న యాజమాన్యాలు తొలినాళ్లలో చిన్న పరిశ్రమల స్థాపనతోనే ఎదిగిన వారే అని గమనించాలి. రిలియన్స్, ఇన్ఫోసిస్ లాంటి అనేక ప్రఖ్యాత కంపెనీలు కొన్ని దశాబ్దాల క్రితం చిన్న పరిశ్రమలుగానే ప్రారంభం అయినట్లు మనకు చరిత్ర వివరిస్తున్నది. సృజనశీలురు, విలక్షణ ఆలోచనపరులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా వేల/లక్షల మంది సుక్ష్మ, చిన్న పరిశ్రమ స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారు. ఉన్నత విద్య అభ్యసించిన యువత ఉద్యోగాల వెంట పడకుండా స్వంతం చిన్న పరిశ్రమలను ప్రారంభిస్తున్నారు, అనేకులు సఫలం కూడా అవుతున్నారు. పేద వర్గాలకు చెందిన యువ విద్యావేత్తలకు చిన్న/మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సీడీలతో కూడిన లేదా వడ్డీ లేని రుణాల రూపంలో ఆర్థిక సహాయం కూడా అందించడం జరుగుతోంది.

దేశవ్యాప్తంగా 6.3 కోట్లకు పైగా ఎంఎస్ఎంఈలు:

డిజిటల్ ప్రపంచ ఆలోచనలను పసిగట్టి వైవిధ్యమైన వస్తువులను తయారు చేయడం, భారీ పరిశ్రమలకు ముడి సరుకు లేదా మధ్యంతర వస్తువులను అందించడం, వస్తు పంపిణీ వ్యవస్థలో కీలక పాత్ర వహించడం లాంటి ప్రధాన బాధ్యతలను సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు సమర్థవంతంగా మోస్తున్నాయి. అధిక శాతం దేశ యువత ఎంఎస్ఎంఈ రంగాల్లో ఉద్యోగ ఉపాధులు పొందుతున్నారని గమనించాలి. భారతదేశవ్యాప్తంగా 6.3 కోట్లకు పైగా ఎంఎస్ఎంఈలు పని చేస్తున్నాయి.

ఈ పరిశ్రమలు భారీ అంతర్జాతీయ సంస్థలకు అవసరమైన విడి భాగాలను సరఫరా చేయడం జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో అధిక భాగం ఈ రంగంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. జౌళి, తోలు, ఔషధాలు, ఆటోమోటివ్స్, ఆభరణాలు, రత్నాలు లాంటి అనేక ఉత్పత్తులు 45 శాతం వరకు ఎంఎస్ఎంఈల ద్వారానే జరుగుతున్నాయి. ఎంఎస్ఎంఈల కృషితో 2025 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ వ్యవస్థగా అవతరించనున్నది.

ఆత్మ నిర్భర్ భారత్ సాకార దిశగా చిన్న పరిశ్రమలు:

2020 నుండి "ఆత్మ నిర్భర్ భారత్" ప్యాకేజీ కింద ఎంఎస్ఎంఈలకు భారీ ఎత్తున ఊతం ఇవ్వడం కొనసాగుతున్నది. చిన్న పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పన, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం, సాంస్కృతిక వారసత్వాన్ని/సంప్రదాయాలను సంరక్షించడం లాంటి పలు ప్రయోజనాలు కలిగి ఉన్న ఎంఎస్ఎంఈలను కాపాడుకోవడం మనందరి కనీస బాధ్యత అని గమనించాలి. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడానికి ఎగ్జిబిషన్స్, ట్రేడ్ ఫెయిర్స్, సెమినార్లు, వర్క్‌షాప్‌లు, అవార్డులు, గుర్తింపులు, విధాన పరమైన మద్దత్తు ఇవ్వడం నిరంతరం కొనసాగాలి. ఆర్థిక సహాయం, డిజిటల్ టెక్నాలజీని అందుబాటులోకి తేవడం లాంటివని కాలానుగుణంగా జరగాలి.

దేశాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్న ఎంఎస్ఎంఈలను అక్కున చేర్చుకొని, అవసరమైన మద్దత్తు ఇస్తూ నిబద్ధతతో కూడిన చేయూతను అందిద్దాం, ఆ యాజమాన్యాలకు విశ్వాసం కలిగిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

మహిళలకు, యువతకు గౌరవాన్ని ఇవ్వడంలోను జన్ ధన్ యోజన సర్వోన్నతంగా నిలిచింది: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :అందరికీ ఆర్థిక సేవలను అందుబాటులోకి తేవడంలో జన్ ధన్ యోజన గొప్ప ప్రభావాన్ని చూపిందని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ రోజుతో ఈ పథకం అమలులోకి వచ్చి పదేళ్లు పూర్తి అయ్యాయి. ఈ పథకం లబ్దిదారులకు, ఈ పథకాన్ని విజయవంతం చేసిన వారు అందరికీ ప్రధాన మంత్రి అభినందనలు తెలిపారు. ఆర్థిక సేవలను అందరి చెంతకు తీసుకుపోవడంలోను, కోట్లాది ప్రజలకు, ప్రత్యేకించి మహిళలు, యువతీ యువకులు, సమాజాదరణకు నోచుకోకుండా దూరంగా మిగిలిపోయిన వారందరికీ వారి ఆత్మగౌరవాన్ని పెంచడంలో జన్ ధన్ యోజన అగ్ర స్థానాన నిలిచిందని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

''ఈ రోజున, మనం ఒక మహత్తరమైన సందర్భాన్ని గుర్తుకు తెచ్చుకొంటున్నాం – అదే 'జన్ ధన్ యోజన'కు పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భం లబ్దిదారులకు, ఈ పథకాన్ని విజయవంతం చేయడంలో శ్రమించిన వారందరికీ అభినందనలు. సమాజంలో అన్ని వర్గాల వారికీ ఆర్థిక సేవలు అందేటట్లుగా ఆ సేవలను పెంచడంలో, కోట్ల కొద్దీ దేశ ప్రజలకు, విశేషించి మహిళలకు, యువతకు, సమాజ ఆదరణకు నోచుకోకుండా దూరంగా మిగిలిపోయిన వర్గాల వారికి తల ఎత్తుకొని జీవించే అవకాశాన్ని ఇవ్వడంలో జన్ ధన్ యోజనది సర్వోన్నత పాత్ర అని చెప్పాలి.''

కేంద్ర ప్రభుత్వరంగ పథకం 'వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి' ప్రగతిశీల విస్తరణకు మంత్రిమండలి ఆమోదం

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రిమండలి ఇవాళ కేంద్ర ప్రభుత్వ రంగ పథకం 'వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి' (ఎఐఎఫ్) ప్రగతిశీల విస్తరణకు ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద ఆర్థిక సహాయం అందించే సదుపాయాన్ని మరింత ఆకర్షణీయం, ప్రభావశీలం, సార్వజనీనం చేయడం లక్ష్యంగా ఈ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసింది.

దేశవ్యాప్తంగా రైతులోకానికి చేయూత దిశగా వ్యవసాయ మౌలిక సదుపాయాల మెరుగుదల, బలోపేతం కోసం తీసుకుంటున్న కీలక చర్యల్లో భాగంగా 'వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి' పథకం పరిధి విస్తరణకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రకటించింది. అర్హతగల ప్రాజెక్టుల పరిధి విస్తరణ, బలమైన వ్యవసాయ మౌలిక సదుపాయాల పర్యావరణ వ్యవస్థ ప్రోత్సహించే అదనపు సహాయక చర్యలను ఏకీకృతం చేయడం ఈ కార్యక్రమాల ధ్యేయం.

ఆచరణాత్మక వ్యవసాయ ఆస్తులు: 'వ్యవసాయ సామాజిక ఆస్తుల కల్పన ప్రాజెక్టుల' కిందకు వచ్చే మౌలిక సదుపాయాల కల్పన దిశగా అర్హులైన లబ్ధిదారులందరికీ ఈ పథకం వెసులుబాటు కల్పిస్తుంది. ఈ చర్యతో సామాజిక వ్యవసాయ సామర్థ్యాలను పెంచే ఆచరణాత్మక ప్రాజెక్టుల నిర్మాణం సులభమవుతుంది. తద్వారా ఈ రంగంలో ఉత్పాదకత, స్థిరత్వం మెరుగుపడతాయి.

ఇంటిగ్రేటెడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులు: 'ఎఐఎఫ్' కింద అర్హతగల కార్యకలాపాల జాబితాలో 'ఇంటిగ్రేటెడ్ ప్రైమరీ సెకండరీ ప్రాసెసింగ్ ప్రాజెక్టులు' కూడా చేరుతాయి. అయితే, దీనికింద పరిగణించబడిన నిర్దేశిత అనుబంధ ప్రాజెక్టులకు కేంద్ర ఆహార తయారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ పథకాల కింద తోడ్పాటు లభిస్తుంది.

పిఎం కుసుమ్–ఎ: రైతు/రైతు బృందాలు/రైతు ఉత్పాదక సంస్థలు/సహకార సంఘాలు/పంచాయతీల కోసం 'ఎఐఎఫ్'తో 'పిఎం–కుసుమ్'లోని 'ఎ' భాగాన్ని కలిపే వెసులుబాటు లభిస్తుంది. ఈ కార్యక్రమాలను ఒకే తాటిపైకి తేవడం ద్వారా వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పనతోపాటు సుస్థిర, పరిశుభ్ర ఇంధన పరిష్కారాలను ప్రోత్సహించడం హం దీని లక్ష్యం.

ఎన్ఎబిసంరక్షణ్: 'సిజిటిఎఎస్ఇ'తోపాటు 'ఎన్ఎబిసంరక్షణ్' ట్రస్టీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా 'ఎఫ్‌పిఒ'ల రుణహామీ సదుపాయాన్ని విస్తరించే ప్రతిపాదన కూడా ఆమోదం పొందింది. ఈ రుణహామీ సౌలభ్యం విస్తరణ వల్ల 'ఎఫ్‌పిఒ'ల ఆర్థిక భద్రత, రుణార్హత మెరుగుపడతాయి. తద్వారా వ్యవసాయ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో మరిన్ని పెట్టుబడులకు ప్రోత్సాహం లభిస్తుంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2020లో 'ఎఐఎఫ్'ను ప్రారంభించారు. అప్పటినుంచి ఈ నిధి తోడ్పాటుతో 6623 గిడ్డంగులు, 688 శీతల గిడ్డంగులు, 21 గాదెల నిర్మాణం పూర్తయింది. దీంతో దేశవ్యాప్తంగా 500 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటి) అదనపు నిల్వ సామర్థ్యం సమకూరింది. ఇందులో 465 'ఎల్ఎంటి' సాధారణ నిల్వ, 35 'ఎల్ఎంటి' శీతల నిల్వ సామర్థ్యం ఏర్పడ్డాయి. దీనివల్ల ఏటా 18.6 'ఎల్ఎంటి' మేర ఆహార ధాన్యాలు, 3.44 'ఎల్ఎంటి'ల ఉద్యాన ఉత్పత్తులు ఆదా అవుతాయి. కాగా, 'ఎఐఎఫ్' కింద ఇప్పటిదాకా 74,508 ప్రాజెక్టులకు రూ.47,575 కోట్లదాకా నిధులు మంజూరయ్యాయి. మరోవైపు ఈ ప్రాజెక్టులవల్ల వ్యవసాయ రంగంలో రూ.78,596 కోట్ల పెట్టుబడుల కూడా సమకూరాయి. ఇందులో రూ.78,433 కోట్లు ప్రైవేట్ సంస్థల నుంచి సమీకరించినవే కావడం విశేషం. వీటన్నిటికీ తోడు 'ఎఐఎఫ్' కింద మంజూరైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వ్యవసాయ రంగంలో 8.19 లక్షలకుపైగా గ్రామీణ ఉపాధి అవకాశాల సృష్టికి దోహదం చేశాయి.

తాజాగా 'ఎఐఎఫ్' పథకం విస్తరణతో వృద్ధికి మరింత ఊపు లభిస్తుంది. ఉత్పాదకత మెరుగుకు, వ్యవసాయ ఆదాయాల పెంపునకు, మొత్తంమీద దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం సుస్థిరతకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది. దేశంలో వ్యవసాయ మౌలిక సదుపాయాల సమగ్రాభివృద్ధి ద్వారా వ్యవసాయ రంగ బలోపేతంపై ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్యలు ప్రతిబింబిస్తాయి.

క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి-కలెక్టర్ శివశంకర్ లోతేటి

కడప, ఆగస్టు 29 : క్రీడల వల్ల భౌతిక వికాసం, దేహదారుఢ్యం పెరుగుతుందని ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను జీవితంలో భాగంగా పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. గురువారం స్థానిక డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ మైదానం నందు డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని నేషనల్ స్పోర్ట్స్ డే లో భాగంగా వివిధ రకాల క్రీడాకారులకు పోటీలను నిర్వహించి బహుమతుల ప్రధానం కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ? ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను జీవితంలో ఒక భాగంగా పెట్టుకొని భౌతిక వికాసం, దేహదారుఢ్యం, మానసిక వికాసం పెంచుకోవాలని క్రీడల వల్ల భోజనాలు ఉన్నాయన్నారు. యువత, విద్యార్థినీ విద్యార్థులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. క్రీడల్లో మెలుకువలను తెలుసుకొని రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు నేషనల్ స్పోర్ట్స్ డే ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వైయస్సార్ కడప జిల్లాలో అతి ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు.

అందులో భాగంగానే నెల 25వ తేదీ నుండి అనేక కార్యక్రమాలు 20రకాల క్రీడా పోటీలను నిర్వహించి, జిల్లాస్థాయిలో పోటీలను నిర్వహించి క్రీడాకారులందరికీ కూడా బహుమతులు ప్రధానం జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఒక ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందని, యువతలో విద్యార్థినీ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచడానికి, ఆసక్తి పెంచడానికి ఈ ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ప్రతి దినం దినచర్యలో భాగంగా క్రీడను ఎంచు కొంటే ఒక భౌతిక వికాసం, దేహదారుఢ్యం, మానసిక వికాసం పెరుగుతుందన్నారు. క్రీడల వల్ల ఏక ప్రయోజనాలు ఉన్నందువల్ల ప్రతి ఒక్కరూ కూడా వారి దినచర్యలో ఏదో ఒక క్రీడను జీవితంలో భాగంగా అన్ని రకాలుగా ప్రయోజనాలు ఉంటాయని సందేశం ఇవ్వడం కోసమే మన రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ డే ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

తొలుత హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు శాలువాతో సత్కరించి జ్ఞాపికలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అంతకు మునుపు హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా స్థానిక కోటిరెడ్డి సర్కిల్ వద్ద జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి చేతుల మీదుగా 3 కి.మీ.ల ర్యాలీని క్రీడాజ్యోతిని వెలిగించి, జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కోటిరెడ్డి సర్కిల్ నుండి ప్రారంభమై 7 రోడ్లు, పాత రిమ్స్ సర్కిల్, శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం మీదుగా డీఎన్ ఏ స్టేడియం (మున్సిపల్ స్టేడియం) వరకు కొనసాగి ముగిసింది. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ జగన్నాథ్ రెడ్డి, స్టెప్ సీఈవో సాయి గ్రెస్, వివిధ క్రీడల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన డిప్యూటీ రిజిస్ట్రార్..

హైదరాబాద్, ఆగష్టు 29 : మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కో – ఆపరేటివ్ శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బొమ్మల శ్రీనివాసరాజు లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు.. ఏసీబీ సిటీ జోన్ –2 డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కో– ఆపరేటివ్ కార్యాలయంలో ఇవాళ జరిగిన రైడ్ లో శ్రీనివాస రాజు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.

డీఎస్పీ శ్రీధర్ వెల్లడించిన వివరాల ప్రకారం ఈనెల 24న తమకు ఫిర్యాదు అందిందని, దాని ప్రకారం నవ భారత్ కో – ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ కు ఒక కుటుంబానికి మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించటానికి ఆర్బిట్రైటర్ గా వెళ్లిన జిల్లా కో – పరేటివ్ డిపార్ట్ మెంట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఫిర్యాదుదారు నుంచి రూ.5లక్షలు లంచం డిమాండ్ చేశాడన్నారు.

అందులో భాగంగా గురువారం లక్ష రూపాయలు కలెక్టరేట్ వద్ద కారు డిక్కీ తెరిపించి మధ్యవర్తుల సహాయంతో లక్ష రూపాయలు పెట్టి లాక్ చేస్తుండగా వల పన్ని పట్టుకున్నామన్నారు.

లక్ష రూపాయలు, కారును స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందుతుడిని కోర్టులో హాజరు పరుస్తామని వివరించారు.

234 కొత్త నగరాలు/పట్టణాల్లో ప్రైవేట్ ఎఫ్ఎం రేడియో ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :ప్రైవేట్ ఎఫ్ఎం రేడియో మూడో దశ విధానం కింద 234 కొత్త నగరాల్లో 730 ఛానళ్ల కోసం మూడో బ్యాచ్ కింద బహిరంగ ఈ–వేలాన్ని నిర్వహించేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వీటి ద్వారా రూ.784.87 కోట్లు నిర్ణీత రాబడి (రిజర్వు ధర)గా ఉండాలన్నది ప్రభుత్వ అంచనా.

రాష్ట్రాల వారీగా నగరాలు/పట్టణాల జాబితా, తాజా వేలం కోసం ఆమోదం పొందిన ప్రైవేట్ ఎఫ్ఎమ్ ఛానళ్ల సంఖ్య అనుబంధంలో ఉంది.

ఎఫ్ఎం ఛానల్ వార్షిక లైసెన్స్ ఫీజు (ఏఎల్ఎఫ్)ను జీఎస్టీ కాకుండా, స్థూల ఆదాయంలో 4 శాతంగా వసూలు చేసే ప్రతిపాదనకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. 234 కొత్త నగరాలు/ పట్టణాలకు ఇది వర్తిస్తుంది.

ఇప్పటికీ ప్రైవేట్ ఎఫ్ఎం రేడియో ప్రసారాల పరిధిలో లేని 234 కొత్త నగరాలు/ పట్టణాలలో ప్రైవేట్ ఎఫ్ఎమ్ రేడియో ఏర్పాటు ఆయా నగరాలు/పట్టణాల్లో వాటి అవసరాన్ని నెరవేర్చడంతో పాటు, మాతృభాషలో కొత్త/ స్థానిక అంశాలను ప్రసారం చేస్తాయి.

ఇది కొత్త ఉపాధి అవకాశాల సృష్టికి, స్థానిక మాండలికాల, సంస్కృతుల ప్రోత్సాహానికి ఈ ఛానెళ్ల దోహదం చేయడంతో పాటు, 'వోకల్ ఫర్ లోకల్' అన్న ప్రభుత్వ విధానాన్ని బలపరుస్తుంది.

ఆమోదం పొందిన వాటిలో అనేక నగరాలు/అభిలాష ఉన్న జిల్లాల్లోని పట్టణాలు, నక్సల్ ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయి. ఆ ప్రాంతాలలో ప్రైవేటు ఎఫ్ఎమ్ రేడియో ఏర్పాటు ద్వారా అక్కడ ప్రభుత్వ పరిధి మరింత బలోపేతమవుతుంది.

అడపడుచులకు పవన్ కల్యాణ్ అదిరిపోయే గిఫ్ట్..

–పిఠాపురం పురూహూతికా దేవాలయంలో వరలక్ష్మీ వ్రతం
–ఇందులో పాల్గొనే మహిళలకు పవన్ చీరల పంపిణీ
–మొత్తం 12 వేల చీరలు సిద్ధం
–ఆలయంలో భారీ ఏర్పాట్లు..

అమరావతి, ఆగష్టు 29 : పిఠాపురం ఎమ్మెల్యేనా.. మజాకా నా అన్నట్టుంది పవన్ కళ్యాణ్ వ్యవహారం. తనను తొలిసారి అసెంబ్లీకి పంపిన పిఠాపురంపై ఆయన స్పెషల్ ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా ఆ నియోజకవర్గంలోని ఆడపడుచుల మనసులు గెలుచుకునేందుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రద్ధ చూపిస్తున్నారు. అందులో భాగంగా ఈ శుక్రవారం 12వేల చీరలను పిఠాపురంలోని ఆడపడుచులకు పంచేందుకు అంతా సిద్ధం చేశారు.

ప్రతీ ఏడూ శ్రావణమాసం చివరి శుక్రవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన పిఠాపురంలోని పురూహూతికా దేవాలయంలో పెద్ద ఎత్తున వరలక్ష్మి వ్రతాలు చేసుకుంటారు ఆడపడుచులు మాతృమూర్తులు. అదే కోవలో ఈ ఏడాది కూడా రేపు 30న సామూహిక వరలక్ష్మి వ్రతాలకు ఏర్పాట్లు చేశారు ఆలయ అధికారులు.

ఈ సందర్భంగా వ్రతం కోసం వచ్చే మాతృమూర్తులకు తన సొంత ఖర్చులతో చీరలు పంచేందుకు రంగం సిద్ధం చేశారు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. దీని కోసం ఇప్పటికే ఏకంగా 12వేల చీరలను పిఠాపురానికి పంపించారు ఆయన.

వాటిలో 6000 చీరలను పసుపు కుంకుమతో కలిపి అమ్మవారి ప్రసాదంగా ఆలయం వద్ద పూజ ముగిసిన తర్వాత అందజేస్తారు.

ఈశాన్య భారతంలో జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :ఈశాన్య భారతంలో జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాల వాటా కింద కేంద్ర ఆర్థిక సహాయం (సిఎఫ్ఎ) అందించే దిశగా నేడు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన మంత్రిమండలి ఆమోదం తెలిపింది. కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల సంయుక్త భాగస్వామ్యం (జెవి) కింద ఈ ప్రాజెక్టులు నిర్మించనుండగా, ఆ ప్రాంతంలోని వివిధ రాష్ట్రాలకు ప్రభుత్వ వాటా పెట్టుబడి కోసం ఆర్థిక సహాయం చేయాలన్న కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది.

ఈ పథకం 2024–25 నుంచి 2031–32 ఆర్థిక సంవత్సరాల మధ్యకాలంలో రూ.4136 కోట్ల అంచనా వ్యయంతో అమలు కానుంది. ఈశాన్య భారతంలోని వివిధ రాష్ట్రాల పరిధిలో నిర్మించే ఈ జల విద్యుత్ కేంద్రాల సంచిత ఉత్పాదక సామర్థ్యం దాదాపు 15000 మెగావాట్లదాకా ఉంటుంది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకుగల బడ్జెట్ కేటాయింపులలో ఈశాన్య ప్రాంతానికి ఉద్దేశించిన 10 శాతం స్థూల బడ్జెట్ మద్దతు (జిబిఎస్) ద్వారా వీటి నిర్మాణానికి నిధులు సమకూరుస్తారు.

ఈ ప్రాజెక్టులన్నిటి నిర్మాణం, రూపొందించిన పథకం నిర్దేశిస్తున్న మేరకు రాష్ట్ర–కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల భాగస్వామ్యంతో ఒక సంయుక్త సంస్థ (జెవి) ఏర్పాటవుతుంది.

విద్యుత్ కేంద్రాల నిర్మాణ వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వాల వాటాను 24 శాతం... గరిష్ఠంగా రూ.750 కోట్లుగా నిర్ణయించిన నేపథ్యంలో కేంద్రం నుంచి ఆర్థిక సహాయం అందుతుంది. ఒకవేళ అంతకుమించి నిధులు అవసరమైన పక్షంలో ప్రతి ప్రాజెక్టుపైనా విడివిడిగా పునఃసమీక్షించి– గరిష్ఠ పరిమితిపై నిర్ణయం తీసుకుంటారు. ఇక సంయుక్త భాగస్వామ్యంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వ వాటాల నిష్పత్తిని గ్రాంటు అందజేసే సమయంలో ఖరారు చేస్తారు.

అయితే, గిట్టుబాటు కాగల జలవిద్యుత్ ప్రాజెక్టులకు మాత్రమే కేంద్ర ఆర్థిక సహాయం పరిమితం. ఆయా ప్రాజెక్టులు గిట్టుబాటయ్యేవి కాగలగడంలో రాష్ట్రాలు తమవంతు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా ఆ మేరకు ఉచిత విద్యుత్‌ను వదులుకోవడం/సరఫరాలో విభజనసహా లేదా 'ఎస్జిఎస్టి' వాపసు వంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

రూ.40 కోట్లతో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్- కలెక్టర్

శ్రీకాకుళం, ఆగస్టు 29 : మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.40కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఖేలో ఇండియా పథకంలో భాగంగా పాత్రుని వలసలో కేంద్ర ప్రభుత్వ నిధులతో దీని నిర్మాణం పూర్తి చేసి రెండేళ్లలో క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. అలాగే పాత్రునివలసలో ఇప్పటికే నిర్మిస్తున్న క్రీడా వికాస ప్రాంగణంతో అన్ని క్రీడాంశాలను ఒకే చోటుకు తీసుకువస్తామని చెప్పారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శాంతినగర్ కాలనీలోని డీఎస్ఎ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ కు దేశం మొత్తం ప్రతి ఏటా ఇచ్చే గొప్ప నివాళిగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. చదువుతో పాటు క్రీడలను సమన్వయం చేసుకున్న వారు జీవితంలో అత్యున్నత స్థానాలకు చేరుకుంటారని చెప్పారు. ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తే మానసిక దృఢత్వం సాధించవచ్చని, క్రీడల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు అందుకోవచ్చని, గెలవడం కోసం చేసే ప్రణాళిక, శిక్షణ ఇవన్నీ భవిష్యత్తుకు మంచి బాటలు వేస్తాయని చెప్పారు. కోడి రామకృష్ణ స్టేడియం చుట్టూ ప్రేక్షకుల గ్యాలరీ నిర్మాణానికి ప్రతి ఎకరానికి రూపొందిస్తున్నామన్నారు.

శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర

జాతీయ పారిశ్రామిక కారిడార్ నిర్మాణ కార్యక్రమం కింద 12 పారిశ్రామిక సంగమాలు/నగరాలకు మంత్రిమండలి ఆమోదం

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :కేంద్ర ప్రభుత్వం నేడు తీసుకున్న అత్యంత కీలక నిర్ణయంతో భారత్ త్వరలోనే అత్యాధునిక పారిశ్రామిక నగరాల హారంతో శోభిల్లనుంది. ఈ మేరకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రిమండలి ఆర్థిక వ్యవహారాల కమిటీ (సిసిఇఎ) జాతీయ పారిశ్రామిక కారిడార్ నిర్మాణ కార్యక్రమం (ఎన్ఐసిడిపి) కింద రూ.28,602 కోట్ల విలువైన ప్రతిపాదిత 12 ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసింది. భారత పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక పరివర్తనను తెచ్చే ఈ నిర్ణయం ఫలితంగా ఆర్థిక వృద్ధిని, అంతర్జాతీయ పోటీతత్వాన్ని గణనీయంగా ప్రోత్సహించగల పారిశ్రామిక సంగమాలు, నగరాలతో బలమైన వ్యవస్థ రూపుదిద్దుకుంటుంది.

దేశంలోని 10 రాష్ట్రాలలో అమలయ్యే ఈ వ్యూహాత్మక ప్రణాళిక కింద 6 ప్రధాన కారిడార్లలో ఈ 12 ప్రాజెక్టులు నిర్మితమవుతాయి. భారత్ తన తయారీ సామర్థ్యంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుకునే కృషిలో గణనీయ పురోగతిని ఇవి ప్రతిబింబిస్తాయి. ఈ మేరకు ఉత్తరాఖండ్‌లోని ఖుర్పియా; పంజాబ్‌లోని రాజ్‌పురా-పాటియాలా; మహారాష్ట్రలోని డిఘి; కేరళలోని పాలక్కాడ్; ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా, ప్రయాగ్‌రాజ్; బీహార్‌లోని గయ; తెలంగాణలోని జహీరాబాద్; ఆంధ్రప్రదేశ్‌లోని ఓర్వకల్, కొప్పర్తి; రాజస్థాన్‌లోని జోధ్‌పూర్-పాలి ప్రాంతాల్లో ఈ పారిశ్రామిక ప్రాంతాలు రూపుదిద్దుకుంటాయి.

వ్యూహాత్మక పెట్టుబడులు: దేశంలో శక్తిమంతమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడం లక్ష్యంగా 'ఎన్ఐసిడిపి'కి ప్రభుత్వం రూపకల్పన చేసింది. దీనికింద భారీ 'యాంకర్' పరిశ్రమలతోపాటు సూక్ష్మ-చిన్న-మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ) రెండింటిలోనూ పెట్టుబడుల సౌలభ్యం కల్పిస్తుంది. భారత్ 2030 నాటికి 2 ట్రిలియన్ డాలర్ల ఎగుమతుల లక్ష్యం సాధించడంలో ఈ పారిశ్రామిక సంగమాలు ఉత్ప్రేరకాలుగా తోడ్పడతాయి. అంతర్జాతీయ స్థాయిలో స్వావలంబన, పోటీతత్వం ప్రదర్శించగల భారత్‌ను రూపొందించడంలో ప్రభుత్వ దార్శనికతను ఇవి ప్రతిబింబిస్తాయి.

అత్యాధునిక నగరాలు-ఆధునిక మౌలిక సదుపాయాలు: ఈ సరికొత్త అత్యాధునిక పారిశ్రామిక నగరాలకు ''డిమాండ్ ఏర్పడేలోపే'' అవి 'ప్లగ్-అండ్-ప్లే', 'వాక్-టు-వర్క్' విధానంలో ప్రపంచ ప్రమాణాలతో రూపుదిద్దుకుంటాయి. ఈ విధానంతో నగరాలు సుస్థిర, సమర్థ పారిశ్రామిక కార్యకలాపాలకు మద్దతిచ్చే అధునాతన మౌలిక సదుపాయాలు సమకూరుతాయి.

కేంద్ర ప్రభుత్వరంగ పథకం 'వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి' ప్రగతిశీల విస్తరణకు మంత్రిమండలి ఆమోదం

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రిమండలి ఇవాళ కేంద్ర ప్రభుత్వ రంగ పథకం 'వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి' (ఎఐఎఫ్) ప్రగతిశీల విస్తరణకు ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద ఆర్థిక సహాయం అందించే సదుపాయాన్ని మరింత ఆకర్షణీయం, ప్రభావశీలం, సార్వజనీనం చేయడం లక్ష్యంగా ఈ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసింది.

దేశవ్యాప్తంగా రైతులోకానికి చేయూత దిశగా వ్యవసాయ మౌలిక సదుపాయాల మెరుగుదల, బలోపేతం కోసం తీసుకుంటున్న కీలక చర్యల్లో భాగంగా 'వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి' పథకం పరిధి విస్తరణకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రకటించింది. అర్హతగల ప్రాజెక్టుల పరిధి విస్తరణ, బలమైన వ్యవసాయ మౌలిక సదుపాయాల పర్యావరణ వ్యవస్థ ప్రోత్సహించే అదనపు సహాయక చర్యలను ఏకీకృతం చేయడం ఈ కార్యక్రమాల ధ్యేయం.

ఆచరణాత్మక వ్యవసాయ ఆస్తులు: 'వ్యవసాయ సామాజిక ఆస్తుల కల్పన ప్రాజెక్టుల' కిందకు వచ్చే మౌలిక సదుపాయాల కల్పన దిశగా అర్హులైన లబ్ధిదారులందరికీ ఈ పథకం వెసులుబాటు కల్పిస్తుంది. ఈ చర్యతో సామాజిక వ్యవసాయ సామర్థ్యాలను పెంచే ఆచరణాత్మక ప్రాజెక్టుల నిర్మాణం సులభమవుతుంది. తద్వారా ఈ రంగంలో ఉత్పాదకత, స్థిరత్వం మెరుగుపడతాయి.

ఇంటిగ్రేటెడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులు: 'ఎఐఎఫ్' కింద అర్హతగల కార్యకలాపాల జాబితాలో 'ఇంటిగ్రేటెడ్ ప్రైమరీ సెకండరీ ప్రాసెసింగ్ ప్రాజెక్టులు' కూడా చేరుతాయి. అయితే, దీనికింద పరిగణించబడిన నిర్దేశిత అనుబంధ ప్రాజెక్టులకు కేంద్ర ఆహార తయారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ పథకాల కింద తోడ్పాటు లభిస్తుంది.

పిఎం కుసుమ్-ఎ: రైతు/రైతు బృందాలు/రైతు ఉత్పాదక సంస్థలు/సహకార సంఘాలు/పంచాయతీల కోసం 'ఎఐఎఫ్'తో 'పిఎం-కుసుమ్'లోని 'ఎ' భాగాన్ని కలిపే వెసులుబాటు లభిస్తుంది. ఈ కార్యక్రమాలను ఒకేతాటిపైకి తేవడం ద్వారా వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పనతోపాటు సుస్థిర, పరిశుభ్ర ఇంధన పరిష్కారాలను ప్రోత్సహించడం హేం దీని లక్ష్యం.

ఎన్ఎబిసంరక్షణ్: 'సిజిటిఎంఎస్ఇ'తోపాటు 'ఎన్ఎబిసంరక్షణ్' ట్రస్టీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా 'ఎఫ్‌పిఒ'ల రుణహామీ సదుపాయాన్ని విస్తరించే ప్రతిపాదన కూడా ఆమోదం పొందింది. ఈ రుణహామీ సౌలభ్యం విస్తరణ వల్ల 'ఎఫ్‌పిఒ'ల ఆర్థిక భద్రత, రుణార్హత మెరుగుపడతాయి. తద్వారా వ్యవసాయ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో మరిన్ని పెట్టుబడులకు ప్రోత్సాహం లభిస్తుంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2020లో 'ఎఐఎఫ్'ను ప్రారంభించారు. అప్పటినుంచి ఈ నిధి తోడ్పాటుతో 6623 గిడ్డంగులు, 688 శీతల గిడ్డంగులు, 21 గాదెల నిర్మాణం పూర్తయింది. దీంతో దేశవ్యాప్తంగా 500 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటి) అదనపు నిల్వ సామర్థ్యం సమకూరింది. ఇందులో 465 'ఎల్ఎంటి' సాధారణ నిల్వ, 35 'ఎల్ఎంటి' శీతల నిల్వ సామర్థ్యం ఏర్పడ్డాయి. దీనివల్ల ఏటా 18.6 'ఎల్ఎంటి' మేర ఆహార ధాన్యాలు, 3.44 'ఎల్ఎంటి'ల ఉద్యాన ఉత్పత్తులు ఆదా అవుతాయి. కాగా, 'ఎఐఎఫ్' కింద ఇప్పటిదాకా 74,508 ప్రాజెక్టులకు రూ.47,575 కోట్లదాకా నిధులు మంజూరయ్యాయి. మరోవైపు ఈ ప్రాజెక్టులవల్ల వ్యవసాయ రంగంలో రూ.78,596 కోట్ల పెట్టుబడుల కూడా సమకూరాయి. ఇందులో రూ.78,433 కోట్లు ప్రైవేట్ సంస్థల నుంచి సమీకరించినవే కావడం విశేషం. వీటన్నిటికీ తోడు 'ఎఐఎఫ్' కింద మంజూరైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వ్యవసాయ రంగంలో 8.19 లక్షలకుపైగా గ్రామీణ ఉపాధి అవకాశాల సృష్టికి దోహదం చేశాయి. తాజాగా 'ఎఐఎఫ్' పథకం విస్తరణతో వృద్ధికి మరింత ఊపు లభిస్తుంది. ఉత్పాదకత మెరుగుకు, వ్యవసాయ ఆదాయాల పెంపునకు, మొత్తంమీద దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం సుస్థిరతకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది. దేశంలో వ్యవసాయ మౌలిక సదుపాయాల సమగ్రాభివృద్ధి ద్వారా వ్యవసాయ రంగ బలోపేతంపై ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్యలు ప్రతిబింబిస్తాయి.

బాలల సంరక్షణ కార్యక్రమాలు అమలు చేయాలి.. కలెక్టర్

కరీంనగర్, ఆగష్టు 29 : జిల్లాలో బాలల సంరక్షణ కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మిషన్ వాత్సల్య కార్యక్రమ అమలుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి సంబంధిత మహిళా శిశు దివ్యాంగ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని వివిధ సీసీఐలలో 6వ తరగతి చదువుతున్న పిల్లలందరినీ ఎంపిక చేసి రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్ ఇప్పించాలన్నారు.

జిల్లాలో ఉన్న అనాథ పిల్లలు, సెమి అర్భన్ పిల్లల్లో స్పాన్సర్షిప్ కు అర్హులైన పిల్లలను గుర్తించి, వారి వివరాలు సేకరించాలన్నారు.

జిల్లాలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని, జిల్లాలో ఎక్కడా చట్ట వ్యతిరేక దత్తతలు జరగకుండా సంబంధిత ప్రకృతి ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, బాలలపై జరిగే లైంగిక దాడులను నివారించేందుకు సంబంధిత వ్యవస్థలతో సమయం చేసుకుని పని చేయాలని ఆదేశించారు.

ఈసమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్, మిషన్ వాత్సల్య స్కీమ్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో జనం విలవిల.. హరీశ్ రావు

- పడకేసిన పల్లె వైద్యం
- మంచమెక్కిన మన్యం
- ఊరంతా విష జ్వరాలే
- ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఈ దుస్థితి
- రేవంత్ సర్కార్ పై హరీశ్ రావు కన్నెర్ర
- వైద్య సేవలు మెరుగుపరచాలని డిమాండ్

హైదరాబాద్, ఆగష్టు 29 :పడకేసిన పల్లె వైద్యం, మంచమెక్కిన మన్యం, సీజనల్ వ్యాధులతో జనం విలవిల, ఊరంతా విషజ్వరాలే.. అంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు మాజీ మంత్రి హరీష్ రావు. ఇలాంటి వార్తలను సమైక్య పాలనలో చూసే వాళ్లం అన్నారు. కాంగ్రెస్ పాలన పుణ్యమా అని నేడు ఏ పత్రిక చూసినా మళ్లీ ఆ వార్తలే కనిపిస్తున్నాయన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.

మలేరియా, డెంగ్, గన్యా వంటి విషజ్వరాలు రాష్ట్రవ్యాప్తంగా విజృంభిస్తుంటే పాలకులకు చీమకుట్టినట్టైనా లేకపోవడం దుర్మార్గమన్నారు. జ్వరాలతో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందంటే ప్రభుత్వ నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందని అర్థమన్నారు. పాలన గాడితప్పడం, పారిశుద్ధ్యం పడకేయడంతో పల్లె, పట్టణం తేడా లేకుండా ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి రెండు ఇండ్లలో ఒకరు వైరల్ ఫీవర్ తో వణికిపోతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేక, డెంగీ కిట్స్ లేక రోగులు ప్రైవేటుకు వెళ్లి అప్పుల పాలవుతున్నారని తెలిపారు. ఇదంతా చూసీ చూడనట్లు ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ వ్యవహరిస్తుండటం శోచనీయం అన్నారు. తప్పుడు లెక్కలు విడుదల చేస్తూ, విష జ్వరాల కేసులను తక్కువ చేసి చూపడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు హరీశ్ రావు. విషజ్వరాల కారణంగా ఏ ఒక్క రూ ప్రాణం కోల్పోకుండా చూడాల న్నారు. విషజ్వరాలు విజృంభించిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యం అందించాలన్నారు..

శ్రీశైలం జలాశయం - 8గేట్లు ఎత్తివేత

శ్రీశైలం ఆగష్టు 29 : నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టు నిండుకుండలా తొణికిసలాడుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు 8 గేట్లు పది అడుగుల మేర ఎత్తు కిందికి నీరు నాగార్జున సాగర్ కు వదులుతున్నారు. దట్టమైన నల్లమల్ల కొండల మధ్య పక్షుల కిలకిలారావాల నడుమ పాలనురుగు లాంటి కృష్ణమ్మ నాగార్జున సాగర్ చెంతకు విరబిరా పరుగులు తీస్తుంటే ఆ దృశ్యం పర్యాటకులకు కనువిందు చేస్తుంది. ఎగువ ప్రాంతమైన కర్ణాటక రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షాల మూలంగా జూరాల, సుంకేసుల, ఆల్మట్టి డ్యాములు నిండి కిందికి నీరు విడుదల చేస్తున్నారు.

శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, పూర్తిగా నిండుకున్నది. నీటి సామర్థ్యం 215.8070 టీఎంసీలుగా ఉంది. ఎగువ ప్రాంతం నుంచి నీరు అధికంగా రావడంతో 2,86,371 క్యూసెక్కుల నీరు కిందికి వదులుతున్నారు. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే నీటిని మొత్తం కిందకి వదలడంతో పాటు విద్యుత్ ఉత్పత్తికి ఏపీ నుంచి 30,706 క్యూసెక్కుల నీటిని, తెలంగాణ నుంచి 37,465 క్యూసెక్కుల నీటితో విద్యుత్ ఉత్పత్తిని కుడి, ఎడమల విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి చేస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యాం కూడా పూర్తిస్థాయి నీటిమట్టంకు చేరుకున్నది. శ్రీశైలంకు నాగార్జున సాగర్ కు పర్యాటకులు పోటెత్తుతున్నారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలోని భగవంతుని దర్శనంతో పాటు శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో పర్యాటకుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది.

ఇంజనీరింగ్ అధికారులు తెలిపిన సమాచారం మేరకు పైన ఏగువ ప్రాంతంలో కూడా తుంగభద్ర డ్యామ్ 1633 అడుగుల నీరు పూర్తిస్థాయికి చేరుకున్నది. జూరాల స్కిల్ వే నుంచి 2,61,729 క్యూసెక్కుల నీరు, పీహెచ్ నుంచి 20,368 క్యూసెక్కుల నీరు ఎగువ ప్రాంతం నుంచి వస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే జలాశయాలు పూర్తిగా నిండిపోవడంతో పర్యాటకుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. శ్రీశైలం ప్రాజెక్టుకు వచ్చే భారీ వాహనాలను నియంత్రించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. పూర్తిస్థాయి నీటిమట్టం శ్రీశైలంకు రావడంతో పోతిరెడ్డిపాడు, ముచ్చుమరి ఎత్తిపోతల పథకం, హంద్రీనీవా ఎస్సార్ బీసీ, తెలుగు గంగ, వంటి కాలువలకు పూర్తిగా నీరు పంపుతున్నారు. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు కూడా నీటితో నింపాలని ప్రజాప్రతినిధులు ఇంజనీరింగ్ అధికారులకు సూచిస్తున్నారు.

హైడ్రా అంటే ఓ డ్రామా .. ఈటల

-పేదల ఇళ్లు కూలకొడితే అడ్డుకుంటా

-రేవంత్ ను హెచ్చరించిన బిజెపి ఎంపి ఈటల

హైదరాబాద్, ఆగష్టు 29 : హైడ్రా అంటే ఓ డ్రామా అంటూ ఈటెల రాజేందర్ మండిపడ్డారు. ఒక మంత్రి గానో, అయిదేళ్ల పాటు ఎంపిగానో పనిచేస్తే సీఎం రేవంత్ రెడ్డి పేదోళ్ల బాధ తెలిసేది అంటూ మండిపడ్డారు. నేడు ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ, బఫర్ జోన్ లో ఉన్నారంటూ 40 ఏళ్ల తరువాత పేదోళ్ల ఇండ్ల కు నోటీస్ లు ఎలా ఇస్తారన్నారు. పేదోళ్ల జోలికి వస్తే మేము ఊరుకొం, ఖబర్దార్ అంటు ఈటెల రాజేందర్ హెచ్చరించారు.

మీకు తెలిసిందల్లా ఒక ఎన్ కన్వెన్షన్ కూల్చివేత మాత్రమే? కానీ హస్మత్‌పేట, అల్వాల్, సరూర్ నగర్, సఫిల్‌గూడ చెరువుల సమీపంలో వందలాది పేద కుటుంబాల కన్నీళ్ల బాధ ఎవరికీ తెలియడం లేదని మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. హస్మత్‌పేట చెరువు వద్ద 125 కుటుంబాలు, అల్వాల్ చెరువు వద్ద 120 కుటుంబాలు 1985లో పొట్టచేత పట్టుకొని వచ్చి ఇక్కడ 60 గజాలల్లో లేదా 40 గజాలల్లో భూమిని కొనుక్కున్నారన్నారు. ఈ కుటుంబాల వారు ధనవంతులు కాదని, కడు పేదవారు అన్నారు.

గతంలోనూ సీఎంలు చెరువుల అభివృద్ధి కోసం పని చేశారన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఈరోజే రాష్ట్రం ఏర్పడినట్లు వారే చెరువులను కాపాడుతున్నట్లుగా చేస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. ఏదో ఎన్-కన్వెన్షన్‌ను కూల్చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేసుకొని పేరు తెచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కానీ చాలామందికి తెలియని విషయం ఏమంటే ఒకటో రెండో పెద్దవాళ్ల నిర్మాణాలు కూల్చేసి వందలమంది పేదవారికి నోటీసులు ఇచ్చారన్నారు.

నోటీసులు రావడంతో ఇప్పుడు ఆ పేద కుటుంబాలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు. వారు కార్పోరేటర్, ఎమ్మెల్యే, ఎంపీ వద్దకు పరుగు పెడుతున్నారన్నారు. ఇది పార్టీలకు సంబంధించిన పంచాయతీ కాదని, పేదవాళ్ల పంచాయతీ అన్నారు. హైడ్రా పేరుతో మీరు ఏం చేస్తున్నారో నాకు తెలియదు? కానీ ఇదో డ్రామా అని ముందే చెప్పాన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు, గుడిసెలు కూల్చివేస్తే ఖబర్దార్ అని గతంలోనే హెచ్చరించానని గుర్తు చేశారు.

పేదల జోలికి వెళ్లడం లేదని ముఖ్యమంత్రి, హైడ్రా కమిషనర్ చెబుతున్నారని, కానీ పేదలకు నోటీసులు ఎందుకు ఇచ్చారో వారు చెప్పాలని నిలదీశారు. మల్కాజ్‌గిరి లోక్ సభ పరిధిలోని వందల చెరువుల కింద ఉన్న పేదల కన్నీళ్ల బాధ గురించి తాను ఇదివరకే మాట్లాడానని? ఇప్పుడు ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరిస్తున్నానన్నారు.

ముఖ్యమంత్రి ఈరోజు నుద్ధపూనలా ధర్మాన్ని ఆయనే పునరుద్ధరిస్తున్నట్లుగా, ఛాంపియన్‌గా ఫోజులు కొడుతున్నారని చురక అంటించారు. పేదల జోలికి వస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఇక్కడ నివసిస్తున్న పేదలు కేవలం రేవంత్ రెడ్డినే కాదని? అనేకమంది సీఎంలను చూశారన్నారు. అందరూ ఎన్ కన్వెన్షన్ గురించి మాట్లాడుతున్నారు కానీ ఇన్నేళ్లుగా ఇక్కడ ఉంటున్న పేదల గురించి ఒక్కరూ మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల బాధను అర్థం చేసుకోవాలన్నారు.

నటి కాదంబరీ కేసు-దర్యాప్తు అధికారిగా ఎసిపి స్రవంతి

విజయవాడ, ఆగష్టు 29 : బాలీవుడ్ నటి కాదంబరీ జిత్వానీ ఇష్యూ.. ఏపీలో రాజకీయ దుమారం రేపుతోన్న విషయం విదితమే.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసుపై ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.. ఈ కేసులో ఐపీఎస్‌ల ప్రమేయం ఉందనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో.. సర్కార్ నిర్ణయం అ అధికారుల్లో గుబులు పుట్టిస్తోంది.. తాము పోలీసు అధికారులమనే విషయాన్నే మరిచి.. అప్పట్లో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన నేతల సూచనల మేరకు బాధితులపైనే కేసులు నమోదు చేయడం.. రకరకాలుగా వేధింపులకు గురిచేశా రన్న ఆరోపణలపై త్వరిత గతిన విచారణ చేపట్టాలని స్పష్టం చేసింది ఏపీ సర్కార్..ఈ నేపథ్యంలోనే విజయవాడ క్రైమ్ ఏసీపీ స్రవంతిని విచారణ అధికారిగా నియమించారు. విజయ వాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు.. సమగ్ర విచారణ చేసి నివేదిక ఇవ్వాలనీ సీపీ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే . జిత్వానీ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు తీసుకోవాలని.. ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి కార్యాలయం ఆదేశించింది.

శ్రీశైలంలో వైభవంగా స్వర్ణ రథోత్సవం..

శ్రీశైలం ఆగష్టు 29 : ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం శ్రీశైలంలో శ్రీశైల భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి అమ్మవార్లకు వైభవంగా స్వర్ణరథోత్సవం నిర్వహించారు. శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీ చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి ఈ స్వర్ణరథోత్సవానికి విచ్చేశారు. నెల్లూరుకు చెందిన వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఈ స్వర్ణరథాన్ని దేవసానానికి విరాళంగా సమర్పించారు.

ఈనాటి రథోత్సవానికి దాతలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శాసనసభ్యులు, కొవ్వూరు, నెల్లూరు జిల్లా వారు రావడం జరిగింది. కాగా ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించడం విశేషం. స్వర్ణ రథోత్సవంలో ముందుగా అర్చక స్వాములు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించారు. అనంతరం ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. ఆలయ మహాద్వారం ముందుభాగం నుంచి ఆలయ నాలుగు మాడవీధుల గుండా ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో కోలాటం, చెక్కభజన మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయడం విశేషం.ఇక ఈనాటి స్వర్ణరథోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు దంపతులు, అర్చకస్వా ములు, వేదపండితులు, పలు విభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు. అదేవిధంగా నాలుగు మాడవీధుల్లో కూడా అధిక సంఖ్యలో భక్తులు రథోత్సవాన్ని తిలకించారు.ఈ సందర్భంగా దాత వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాటాడుతూ ఎన్నో జన్మల పుణ్యఫలితంగానే తమకు ఈ స్వర్ణరథాన్ని సమర్పించే అవకాశం లభించిందన్నారు. ప్రతీమాసంలో కూడా ఆరుద్ర నక్షత్రం రోజున దేవస్థానం వారు ఈ రథోత్సవాన్ని నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. క్షేత్రాధిదేవులైన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లు అందరికీ శ్రేయస్సును కలిగించాలని వారు ఆకాంక్షించారు.తరువాత కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు మాట్లాడుతూ దేవస్థానా నికి స్వర్ణరథాన్ని సమర్పించిన దాతల కు కృతజ్ఞతలను తెలియజేశారు. దేవస్థాన వైదిక మండలి సూచనల మేరకు లోకకల్యాణార్థమై ప్రతీమా సంలో కూడా ఆరుద్రోత్సవం రోజున ఈ స్వర్ణ రథోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ధర్మప్రచారంలో భాగంగా దేవస్థానం లో మరిన్ని భక్తి, ఆధ్యాత్మిక కార్యక్ర మాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

భారతీయ రైల్వేల్లో రెండు కొత్త మార్గాలతో పాటు ఒక మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోద ముద్ర

న్యూఢిల్లీ, ఆగష్టు 29 : రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన దాదాపు రూ.6,456 కోట్లు ఖర్చయ్యే మూడు ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ సంఘం (సిసిఇఎ) ఆమోదాన్ని తెలిపింది.

ఈ ప్రాజెక్టులు ఇంతవరకు రైలు మార్గాల సదుపాయానికి నోచుకోనటువంటి ప్రాంతాలను కలుపుతూ రవాణా సంబంధిత సామర్థ్యాన్ని మెరుగు పరచనున్నాయి. అంతేకాకుండా, ఇప్పటికే నిర్వహణలో ఉన్న మార్గాల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, రవాణా వ్యవస్థ వృద్ధికి కూడా తోడ్పడతాయి. ఇది సరఫరా వ్యవస్థలను మరింత సమగ్రతను సంతరించుకోవడానికి, ఆర్థిక వృద్ధి జోరందుకోవడానికి ఉపకరిస్తాయి.

ఈ నూతన మార్గాల ప్రతిపాదనలు భారతీయ రైల్వేలలో సామర్థ్యాన్ని, సేవల తాలూకు విశ్వసనీయతను పెంపొందించి, నేరుగా సంధాన సంబంధిత సౌలభ్యాన్ని అందిస్తూ, రాకపోకలను వెరుగు వరచనున్నాయి. మల్టి-ట్రాకింగ్ ప్రాజెక్టును ఏర్పాటుచేయాలనే ప్రతిపాదన కార్యకలాపాలు మరింత సరళతరం అవుతాయి. రద్దీ తగ్గుతుంది. రకపోకల రద్దీ మరీ ఎక్కువగా ఉన్న మార్గాల్లో రద్దీని తగ్గించాలన్న ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. దానిలో భాగంగానే ఈ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టును ఆమోదించారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సూచించిన ఒక నవ భారత ఆవిష్కరణ దృష్టికోణానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు ఆయా ప్రాంతాల సంపూర్ణ అభివృద్ధికి దోహద పడుతూ, ఆయా ప్రాంతాలలో ఉపాధి అవకాశాలను, స్వయం ఉపాధి అవకాశాలను పెంచుతూ, ప్రజల సమగ్రాభివృద్ధికి తోడ్పడతాయి.

బహుళ విధ సంధానానికి ఉద్దేశించిన 'పిఎమ్-గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్' లో ఈ ప్రాజెక్టులు ఒక భాగం. ఒక ఏకీకృత ప్రణాళిక రచన ద్వారా బహుళ విధ సంధానం సాకారం కానుంది. అదే జరిగితే ప్రజల రాకపోకలకూ, వస్తు రవాణాకూ, సేవల మెరుగుదలకూ నిరంతరాయ సంధానం సమకూరుతుంది.

ఒడిషా, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల్లోని ఏడు జిల్లాల్లో ఏర్పాటయ్యే ఈ మూడు ప్రాజెక్టులు భారతీయ రైల్వేలకు ప్రస్తుతం ఉన్న వ్యవస్థకు దాదాపుగా 300 కిలో మీటర్ల మేరకు విస్తరిస్తుంది.

ఈ ప్రాజెక్టుల అమలుతో మరో

స్పామ్, మోసాల నుంచి వినియోగదారులకు రక్షణ, మరింత సురక్షితమైన టెలికాం వ్యవస్థ జేసీఓఆర్‌తో ట్రాయ్ సమావేశం

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా(ట్రాయ్) నిన్న న్యూఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో రెగ్యులేటర్ల సంయుక్త కమిటీ(జేసీఓఆర్)తో సమావేశం నిర్వహించింది. ఐఆర్‌డీఏఐ, పీఎఫ్ఆర్‌డీఏ, ఆర్బీఐ, సెబీ, ఎంఓసీఏ, ట్రాయ్ నుంచి జేసీఓఆర్ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. టెలికమ్యూనికేషన్ల విభాగం, హోం శాఖ నుంచి ప్రతినిధులు ఈ సమావేశంలో ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ డిజిటల్ యుగంలో నియంత్రణకు సంబంధించిన చిక్కులను పరిశీలించడానికి, నియంత్రణ నిబంధనలను రూపొందించడం కోసం కలిసి పని చేయడానికి జేసీఓఆర్ సంయుక్త వేదికగా నిలుస్తోంది.

ఈ సందర్భంగా ట్రాయ్ చైర్మన్ శ్రీ అనిల్ కుమార్ లాహోటి మాట్లాడుతూ... స్పామ్ మెసేజ్‌లు, కాల్స్ సమస్యను ఎదుర్కోవడానికి ఉమ్మడిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. అనుమతి కలిగిన యూఆర్ఎల్, ఏపీకే, ఓటీటీ లింకులు, కాల్ బ్యాక్ నెంబర్ల జాబితాను ఎస్ఎంఎస్ ద్వారా పంపించడం, ప్రస్తుత టెలిమార్కెటర్లు ప్రకటనలకు సంబంధించిన కాల్స్‌ను డీఎల్‌టీ వేదికగా 140 శ్రేణి నుంచి చేసేలా మార్చడం, పీఈ-టీఎం కోసం పని చేసే టెలిమార్కెటర్ల జాబితా ప్రకటన అమలుపై రెగ్యులేటర్లు చర్చించి వీలు కల్పించాలని ఆయన కోరారు.

టెలికాం మాధ్యమాల ద్వారా యూసీసీ, మోసాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన సంయుక్త చర్యలు, వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇందులో చర్చించిన కీలక అంశాలు ఇవి:-

కంటెంట్ టెంప్లేట్లలో అనుమతి కలిగిన యూఆర్ఎల్‌లు, ఏపీకేలు, ఓటీటీ లింక్‌లు, కాల్ బ్యాక్ నెంబర్ల జాబితా తయారు చేయడంలో సంస్థల పాత్ర, అన్ని మెసేజ్‌లు పంపించిన వారి నుంచి అందుకునే వారి వరకు జాడ కనుగొనేలా చూడటం - హెడర్లు, టెంప్లేట్ల దుర్వినియోగానికి సంబంధించి అనేక ఘటనల గుర్తింపు. మెసేజ్‌లలోని కొన్ని భాగాలను ఉపయోగించి హానికరమైన లింకులను పంపించి మోసాలు చేస్తున్నారు. ఒకవేళ హెడర్లు, కంటెంట్ టెంప్లేట్లను దుర్వినియోగం చేసినప్పుడు ఏ సంస్థ మెసేజ్‌లను పంపించిందో గుర్తించడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ట్రాయ్ ఇటీవలి మార్గదర్శకాల్లో నిర్దేశించిన కాలపరిమితుల మేరకు అనుమతి గల యూఆర్ఎల్‌లు, ఏపీకేలు, ఓటీటీ లింకులు, కాల్ బ్యాక్ నెంబర్ల జాబితా రూపొందించడం, పీ ఈ-టీఎం కోసం పని చేసే టెలిమార్కెటర్ల జాబితా ప్రకటించడం తప్పనిసరి.

అయాచిత కాల్స్ చేయడానికి సంస్థలు పీఆర్ఐ/ఎస్ఐపీ చానళ్ల వినియోగం - చాలా వ్యాపార సంస్థలు వాణిజ్యపరమైన వాయిస్ కాల్స్ చేసేందుకు వందలాది ఇండికేటర్లతో ఎస్ఐపీ/పీఆర్ఐ లైన్లను వినియోగించడం ట్రాయ్ నిబంధనలను ఉల్లంఘించడమే. ఇలాంటి సంస్థలు ప్రకటనలకు సంబంధించిన కాల్స్ చేసేందుకు కేటాయించిన 140 శ్రేణికి మారడం తప్పనిసరి. పీఆర్ఐ/ఎస్ఐపీ/బల్క్ కనెక్షన్లను ఉపయోగించి ప్రకటనల వాయిస్ కాల్స్/రోబో కాల్స్/ముందే రికార్డు చేసిన కాల్స్ చేస్తున్న మోసగాళ్లపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాల్సి అవసరం ఉంది.

వినియోగదారుల నుంచి డిజిటల్ పద్ధతిలో సమ్మతి పొందడానికి టెలికం సేవలు అందించే సంస్థల కోసం ఏర్పాటు చేసిన డీసీఏ వ్యవస్థ వినియోగం - మెసేజింగ్ సేవలతో పాటు వాయిస్ కాల్స్ కోసం సంస్థలకు డీసీఏ వ్యవస్థ చాలా విలువైనది. డీఎన్‌డీ ప్రాధాన్యతలు ఎలా ఉన్నప్పటికీ మెసేజ్‌లు పంపేందుకు, కాల్స్ చేసేందుకు ఇది అనుమతి ఇస్తుంది. డీసీఏకు అవసరమైన సాంకేతికత సదుపాయాలు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. నియంత్రణ సంస్థలు తమ పరిధిలోని సంస్థలు ఈ సదుపాయాన్ని సమర్థవంతంగా వినియోగించమని చెప్పాల్సిందిగా కోరారు.

సేవా, లావాదేవీలకు సంబంధించిన కాల్స్ చేసేందుకు 160 శ్రేణిని సంస్థలు ఉపయోగించడం ద్వారా వినియోగదారులు సులువుగా గుర్తు పట్టగలరు - 160 శ్రేణిని ప్రత్యేకంగా సేవా, లావాదేవీలకు సంబంధించిన కాల్స్ కోసమే కేటాయించారు. వివిధ అవకాశాల సాధ్యాసాధ్యాలపై ట్రాయ్, ఆర్బీఐ చేపట్టిన మార్గదర్శ అధ్యయనం ద్వారా తెలుసుకున్న అంశాలపై చర్చ జరిగింది.

టెలికాం వనరులను వినియోగించి జరిగే మోసాల నియంత్రణ కోసం రెగ్యులేటర్ల మధ్య సమాచార మార్పిడిని పెంపొందించడం - వివిధ రెగ్యులేటర్లు వాటి వద్ద ఉన్న సమాచారాన్ని పంచుకొని, మోసాలను నియంత్రించడానికి సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని చెప్పారు.

ఈ సమస్యలను సమష్టిగా ఎదుర్కొని, వినియోగదారులను మోసపూరిత, స్పామ్ కాల్స్ వల్ల నష్టాల నుంచి కాపాడటం, మరింత భద్రమైన, సమర్థవంతమైన టెలికాం వ్యవస్థ ఉండేలా చూడటం జేసీఓఆర్ లక్ష్యం.

అతివాహక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా 6 క్యూబిట్ క్వాంటం ప్రాసెసర్ పరీక్షించిన డీఆర్డీవో యువ శాస్త్రవేత్తలు

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :పుణేలోని డీఆర్డీవో- క్వాంటం టెక్నాలజీస్ యంగ్ సైంటిస్ట్స్ లెబొరేటరీ (డీఎస్ఎల్-క్యూటీ), ముంబయి టాటా ఫండమెంటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లకు చెందిన శాస్త్రవేత్తలు- అతివాహకత (సూపర్ కండక్టివిటీ) కలిగిన సర్క్యూట్ ఆధారంగా 6 క్యూబిట్ క్వాంటం ప్రాసెసర్ పని విధానాన్ని విజయవంతంగా పరీక్షించారు. డీఎస్ఎల్-క్యూటీ పర్యవేక్షక అత్యున్నత స్థాయి కమిటీ కూడా దీనిని పరిశీలించింది. క్లౌడ్ నుండి క్వాంటం సర్క్యూట్ ను సమర్పించడం, క్వాంటమ్ హార్డ్ వేర్ పై ప్రోగ్రాంను అమలు చేయడం, మదింపు ఫలితాలతో క్లౌడ్ అనుసంధానాన్ని(ఇంటర్ ఫేస్) కొత్త రూపంలోకి మార్చడం వంటివి ఈ పరీక్షలో భాగంగా ఉన్నాయి.

డీఎస్ఎల్-క్యూటీ, టిఐఎఫ్ఆర్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మధ్య త్రిముఖ భాగస్వామ్యంతో టిఐఎఫ్ ఆర్ ముంబయిలోని కొలాబా క్యాంపస్‌లో ఈ ప్రాజెక్టును అమలు తీరును పరీక్షిస్తున్నారు. మార్కెట్టులో లభించే ఎలక్ట్రానిక్ పరికరాలు, స్వయంగా తయారు చేసుకున్న అభివృద్ధి బోర్డుల సాయంతో డీఎస్ఎల్-క్యూటీ శాస్త్రవేత్తలు క్వాంటం పరీక్షను నియంత్రించగలిగే, పరీక్ష సమాచారాన్ని సేకరించగలిగే పరికరాన్ని రూపొందించుకున్నారు.

శాస్త్రవేత్తలు క్యూబిట్లను టిఐఎఫ్ఆర్ లో రూపొందించగా, క్వాంటం ప్రాసెసర్ ను టిఐఎఫ్ఆర్ లో కొత్త రింగ్-రెసోనేటర్ డిజైన్ (టిఎస్ఐఆర్ నూతన ఆవిష్కరణ) ఆధారంగా అభివృద్ధి చేశారు. క్వాంటం పరికరాలతో మాట్లాడగలిగిన క్లౌడ్ ఆధారిత అనుసంధానాన్ని (ఇంటర్ ఫేస్)ని టీసీఎస్ అభివృద్ధి చేసింది.

క్వాంటం స్థాయి పరీక్షలు నిర్వహించుకునేందుకు దీనిని సిద్ధం చేస్తున్నారు. విద్య, పరిశోధన అవసరాలతోపాటు , అతి వాహక (సూపర్ కండక్టివిటీ) క్వాంటం పరికరాలను పరీక్షించడానికి ఈ కొత్త వ్యవస్థ ఉపకరిస్తుంది.

వివిధ స్థాయిలో క్వాంటం కంప్యూటర్ల అభివృద్ధి, కార్యకలాపాలు, వాణిజ్యీకరణ, ఇందులో ఉన్న సాంకేతికపరమైన సవాళ్లు, అభివృద్ధి ప్రయత్నాలు, సమయం, ఆర్థిక వనరులకు అనుగుణంగా క్యూబిట్ల సంఖ్యను పెంచడం, స్కేలింగ్ ధోరణులను అంచనా వేయడం తదుపరి లక్ష్యాలు ఇందులో ఉన్నాయి. క్వాంటం సిద్ధాంతం నుంచి ఇంజినీరింగ్, వాణిజ్యం వరకు అన్ని కోణాల్లో దీనిని వినియోగించుకోవాలన్న ఆలోచనతో ఈ క్వాంటం కంప్యూటర్లను పరీక్షిస్తున్నారు.

మహబూబ్ నగర్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

- ఎటువంటి నోటీస్ లు లేకుండా నేటమట్టం
- తెల్లవారక ముందే బుల్ డోజర్లతో సిబ్బంది ప్రత్యక్షం
- తేరుకునే లోపే 75 ఇళ్లు ధ్వంసం
- గగ్గోలు పెడుతున్న ప్రజలు
- పట్టాలున్నా ఈ కూల్చివేతలు ఏమిటి అంటూ రోధనలు

మహబూబ్‌నగర్, ఆగష్టు 29 :రాష్ట్రంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతల పర్వం కానసాగుతున్నది. హైదరాబాద్‌లో హైడ్రా తరహాలో పాలమూరులో కూడా అధికారులు కట్టడాలను నేలమట్టం చేస్తున్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మహబూబ్‌నగర్ మున్సిపల్ అధికారులు ఆదర్శనగర్‌లోని పేదల ఇండ్లను గురువారం తెల్లవారుజామున కూల్చివేశారు. భారీ బందోబస్తుతో రాత్రి 2 నుంచి 3 గంటల సమయంలో హఠాత్తుగా బుల్డోజర్లతో వచ్చిన అధికారులు.. పేదలు నిద్రిస్తుండగానే బయట నుంచి గోడలను నేలమట్టం చేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తుండగానే సుమారు 75 ఇండ్లను కూల్చివేశారు.

గతంలో ప్రభుత్వం తమకు పట్టాలి ఇచ్చిందని చెబుతున్నప్పటికీ వినకుండా అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేతలకు పాల్పడ్డారు. దీంతో పేదలు లబోదిబోమంటున్నారు. కాంగ్రెస్ హయాంలోని పట్టాలు ఇచ్చి ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేయడం ఏంటని నిలదీశారు. తమకు నిలువనీడ లేకుండా చేశారంటూ బాధితులు కంటతడి పెడుతున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న పెద్దలను వదిలేసి తమపై ఎందుకు కక్షగడుతున్నారని శాపనార్థాలు పెడుతున్నారు. కనీసం పునరావాసం కల్పించాలని కోరుతున్నారు. దీంతో పట్టణంలో పేదల ఇండ్లు కూల్చి వేయడం చర్చనీయాంశంగా మారింది. పక్కనే పెద్ద మనుషులు పార్టీల నాయకులు వాళ్ల అనుచరులు కట్టిన ఇళ్లను మాత్రం అధికారులు కూలగొట్టకపోవడం గమనార్హం.

శ్రీ సిటీ..ఇండస్ట్రియల్ పార్క్ కోసం భాగస్వామిగా ఏజీ అండ్ పీ ప్రథమ్ సంస్థ

హైదరాబాద్, ఆగష్టు 29 :భారతదేశంలోని ప్రముఖ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అయిన ఏజీ అండ్ పీ ప్రథమ్ సంస్థ శ్రీ సిటీ ఇంధన అవసరాలను పునరావిష్కరించటంలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తిస్తూ సమగ్ర గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్ ను అభివృద్ధి చేయటం ప్రారంభించింది. శ్రీ సిటీలోని పారిశ్రామిక, వాణిజ్య అండ్ నివాస రంగాలకు ఆధార పడతగిన, తక్కువ ఖర్చుతో కూడిన, పర్యావరణ అనుకూల సహజ వాయువు ఆత్మాభ్యలను అందించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఇటీవల జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. శ్రీ సిటీ అండ్ ఆంధ్రప్రదేశ్ సుస్థిర అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో ఏజీ అండ్ పీ ప్రథమ్ సంస్థ నిబద్ధతను తెలియపరుస్తుంది.

ఈ భాగస్వామ్యం పై ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ అభిలేష్ గుప్తా మాట్లాడుతూ? పారిశ్రామిక, వాణిజ్య సంస్థలకు నమ్మకమైన ఇంధన పరిష్కారాన్ని అందించే సహజ వాయువు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి శ్రీ సిటీతో భాగస్వామ్యం చేసుకోవటానికి తాము సంతోషిస్తున్నామన్నారు. భవిష్యత్తులో రాబోయే నూతన పారిశ్రామిక సంస్థలను సజావుగా కనెక్ట్ చేసే విదంగా సమగ్ర గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్‌తో ఇంధన ల్యాండ్‌స్కేప్‌ను మార్చాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నందున ఈ అసోసియేషన్ గణనీయమైన పురోగతిని సూచిస్తుందన్నారు.

ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ నెల్లూరు, చిత్తూరు అండ్ తిరుపతి, ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ రీజినల్ హ్మ్రీడ్ గౌతమ్ ఆనంద్ మాట్లాడుతూ? ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ తిరుపతి, చిత్తూరు, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, వైఎస్ఆర్ కడప అన్నమయ్య, శ్రీ సత్యసాయి అండ్ అనంతపురంతో సహా ఆంధ్రప్రదేశ్‌లోని 7 జిల్లాల్లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేస్తోందన్నారు. తాము ఇప్పటికే 3 లైవ్ ఎల్ సీఎన్జీ స్టేషన్‌లతో సహా 56 సీఎన్జీ స్టేషన్‌లను ప్రారంభించామన్నారు. శ్రీ సిటీలో సీఎన్జీని పర్యావరణ అనుకూల మొబిలిటీ పరిష్కారంగా పరిచయం చేస్తుండటం పట్ల తాము చాలా సంతోషంగా వున్నామన్నారు.

ఫోర్త్ సిటీ పేరుతో భూ మాఫియా .. ఆరోపించిన హరీశ్ రావు

హైదరాబాద్, ఆగష్టు 29 : ఫోర్త్ సిటీ పేరుతో భూ మాఫియాకు తెరలేచిందని ఆరోపించారు మాజీ మంత్రి , బిఆర్ఎస్ నేత హరీశ్ రావు.. ఆ సిటీ పేరు చెప్పి ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని అన్నారు.. కందుకూరులో 385 ఎకరాలు సర్వే నంబర్ 9లో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి సర్వే చేస్తున్నారని.. తుక్కుగూడలో 25 ఎకరాలు సర్వే నంబర్ 895లో పేద రైతుల దగ్గర బినామీల పేరుతో తీసుకుంటున్నారని.. ముచ్చర్లలో ప్రభుత్వంలో పెద్దలుగా చలామణీ అవుతున్న తమ్ముళ్ల పీఏల పేరుమీద భూములు కొంటున్నారన్నారు.

బిఆర్ఎస్ భవన్ లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడుతానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ తగ్గిందని.. రేవంత్ రెడ్డి దగ్గర ఉండి డీకే అరుణను గెలిపించారని విమర్శించారు. రుణమాఫీపై తాము రిపోర్ట్ ఇస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి ఎందుకు? అని ప్రశ్నించారు.

సుప్రీం తీర్పును తప్పుపట్టడం నేరం

సీఎం స్థాయిలో ఉండి సుప్రీం కోర్టు తీర్పును తప్పుబట్టడం నేరమని హరీశ్‌రావు అన్నారు. వక్రబుద్ధి ఉంటే అన్ని వంకరగా కనిపిస్తాయని.. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి బెయిల్ బీజేపీ ఇస్తేనే వచ్చిందా..? అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. కవిత బెయిల్ విషయంలో న్యాయం, ధర్మం గెలిచిందని.. ఈడీ, సీబీఐపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీతో పోరాటం.. కవితకు బెయిల్ వస్తే బీజేపీతో లాలూచీనా.. అంటూ నిలదీశారు.

మొదట బుద్ధ భవన్, జీహెచ్ఎంసీని కూల్చండి

బుద్ధ భవన్, జీహెచ్ఎంసీ కార్యాలయం నాలాపై ఉన్నాయని.. మొదట వాటిని కూల్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

తమ ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి భవనాలు ఎలా కూలగొడుతారని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్, హోటల్స్, క్లబ్స్ దేని కింద ఉన్నాయని ప్రశ్నించారు. మీర్‌ఆలం, ఉప్పల్, రామంతాపూర్ చెరువులో పెద్దపెద్ద టవర్లు ఉన్నాయని.. అవన్నీ పట్టాభూములు.. వారికి పరిహారం ఇవ్వాలన్నారు. చిత్తశుద్ధి ఉంటే హైడ్రా పరిధిలోని ఆక్రమణలు కూల్చివేయాలన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, నాలాలపై ఉన్న ఆస్తులను కూల్చివేయాలన్నారు.

మంత్రి కోమటిరెడ్డి ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ..

నల్గొండ, ఆగష్టు 29 :నల్లగొండ జిల్లాకు నాలుగు వేల టన్నుల యూరియా అవసరం ఉందని, తక్షణమే పంపించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫోన్ చేశారు. నల్లగొండ పట్టణంలోని మున్సిపల్ పార్కులో ఇవాళ నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాకు యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, నాలుగు వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని జిల్లా వ్యవసాయ శాఖ జేడీ శ్రవణ్, మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. దీనికి మంత్రి స్పందించారు.

ఈ ప్రజాదర్బార్ కార్యక్రమానికి వినతులు అధిక సంఖ్యలో వస్తున్నాయి. పలు సమస్య మీద బాధితులు వచ్చి తమ గోడు వినిపిస్తున్నారు.

ఎవరైనా అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరి ఆర్థిక సహాయం కోరగా కోమటిరెడ్డి సూచన మేరకు ప్రతీక ఫౌండేషన్ ద్వారా తక్షణమే సహాయాన్ని అందిస్తున్నారు. దీంతో బాధితులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఆర్ అండ్ బీ రాష్ట్ర అధికారులతో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో 250 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు మంజూరు చేశామని చెప్పారు. ఇంకా రావాల్సిన రూ.165 కోట్లను తక్షణమే మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువగా వ్యక్తిగత సమస్యలపై వినతులు అధిక సంఖ్యలో వస్తున్నాయి. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు తమకు బీఎల్ఓ విధుల నుండి తెప్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవి, వ్యవసాయ శాఖ జేడీ శ్రవణ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

60 ప్రత్యేక రైళ్లను పొడిగించిన చెప్పిన దక్షిణ మధ్య రైల్వే..

హైదరాబాద్, ఆగష్టు 29 :దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. ప్రస్తుతం వివిధ మార్గాల మధ్య నడుస్తున్న 60 ప్రత్యేక రైళ్లను పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబర్ నుంచి డిసెంబర్ నెలాఖరు వరకు ఆయా ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగిస్తాయని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. రాబోయే దసరా, దీపావళి, ఛట్‌పూజ నేపథ్యంలో రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆయా రైళ్లను పొడిగిస్తున్నట్లు పేర్కొంది.

ప్రత్యేక రైళ్లను ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరింది. పొడిగించిన రైళ్లలో తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల మధ్య నడిచే రైళ్లు ఉన్నాయి. సికింద్రాబాద్-రామనాథపురం (07695), రామనాథపురం-సికింద్రాబాద్ (07696), కాచిగూడ - మధురై (07191), మధురై - కాచిగూడ (07192), కాచిగూడ- నాగర్‌కోయిల్ (07435), నాగర్‌కోయిల్ - కాచిగూడ (07436), సికింద్రాబాద్ - కొల్లం (07193), కొల్లం - సికింద్రాబాద్ (07194) డిసెంబర్ వరకు రాకపోకలు సాగిస్తాయని తెలిపింది.

అలాగే, తిరుపతి-అకోల, అకోల-తిరుపతి, సికింద్రాబాద్-తిరుపతి, తిరుపతి సికింద్రాబాద్, కాకినాడ టౌన్ - లింగంపల్లి, లింగంపల్లి-కాకినాడ టౌన్, కాచిగూడ - తిరుపతి, తిరుపతి-కాచిగూడ, నర్సాపూర్-సికింద్రాబాద్, మచిలీపట్నం - తిరుపతి, సికింద్రాబాద్ - అగర్తలా, హైదరాబాద్ - జైపూర్, హైదరాబాద్ - గోరక్‌పూర్, తిరుపతి- షిర్డీ సాయినగర్, సికింద్రాబాద్ -దానాపూర్, సంత్రాగాచి-సికింద్రాబాద్, షాలిమార్ - సికింద్రాబాద్, హజ్రత్ నిజాముద్దీన్ -సికింద్రాబాద్‌తో పాటు వలుమార్గాల్లో ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయని వివరించింది.

ఎలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలి : జూలకంటి రంగారెడ్డి

నల్గొండ, ఆగష్టు 29 :కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో భాగంగా ఎలాంటి షరతులు, ఆంక్షలు లేకుండా రైతులందర్నీ రుణవిముక్తులను చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేటు ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలని, ప్రతి రైతుకూ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తొలుత ప్రతి రైతుకూ రూ.2లక్షలు అని చెప్పిన ప్రభుత్వం తర్వాత రైతు కుటుంబానికి అని మాట మార్చిందని, అది కూడా అందరికీ మాఫీ చేయడం లేదని విమర్శించారు.

ఇప్పటి వరకు రూ.22 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా జమ చేసినట్టుగా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఏక కాలంలో రూ.2 లక్షలు మాఫీ చేస్తామని ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించారు. రుణమాఫీ 40శాతం కూడా పూర్తి చేయలేదన్నారు. రైతులు బ్యాంకులు, వ్యవసాయాధికారుల చుట్టు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం రుణం తీసుకున్న ప్రతిరైతుకు రుణమాఫీ వర్తింపచేయాలన్నారు. గత ప్రభుత్వం లాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాలయాపన చేస్తే తగిన సమయంలో రైతులు ప్రభుత్వానికి బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

ఫొటోగ్రఫీ పోటీ-2024లో ఆరుగురు విజేతలలో ఒకరికి తృతీయ బహుమతి

రూ.5,000; ఐదుగురికి రూ.2,000 వంతున ప్రోత్సాహక బహుమతి

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :భారత జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సి) 'మైగవ్' పోర్టల్ సహకారంతో నిర్వహించిన ఆన్‌లైన్ మానవ హక్కుల ఫొటోగ్రఫీ పోటీ-2024 ఫలితాలను ప్రకటించింది. ఈ మేరకు తాత్కాలిక చైర్‌పర్సన్, సెక్రటరీ జనరల్, విభాగాల అధిపతులు, ఒక నిపుణుడితో కూడిన పూర్తిస్థాయి కమిషన్ న్యాయ నిర్ణేతల సంఘం విజేతలను ఎంపిక చేసింది. అయితే, సముచిత చర్చ అనంతరం ప్రథమ, ద్వితీయ బహుమతులకు అర్హతగల ఫొటో ఏదీ లేదని నిర్ణయించింది. ఆ మేరకు తృతీయ స్థానం పొందిన విజేతకు రూ.5,000; ప్రోత్సాహక విభాగంలో మరో ఐదుగురికి తలా రూ.2,000 వంతున బహుమతి అందజేస్తామని వెల్లడించింది. 'ఎన్‌హెచ్ఆర్‌సి' నిర్వహించిన ఈ పోటీకి 'మైగవ్' (471), కమిషన్ వెబ్‌సైట్ (171)ల ద్వారా మొత్తం 642 ఫొటోలు అందాయి. అటుపైన వీటన్నిటినీ పరిశీలించి, విజేతల ఎంపిక కోసం కమిషన్ పూర్తిస్థాయి న్యాయనిర్ణేతల సంఘానికి నివేదించేందుకు బయట నుంచి నిపుణులను సభ్యులుగా చేర్చి, మూడు ఉప-సంఘాలను 'ఎన్‌హెచ్ఆర్‌సి' నియమించింది.

నిందితులను కాపాడేందుకు దీదీ ప్రయత్నాలు : కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవి

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటన అత్యంత హేయమని కేంద్ర మంత్రి అన్నపూర్ణ దేవి అన్నారు.

బెంగాల్‌లో జరిగిన ఘటన బాధాకరం, ఈ ఘటనకు సంబంధించి స్వయంగా మహిళ అయిన బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తక్షణమే నిందితులపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.

ఇందుకు విరుద్ధంగా ఈ ఘటనను మభ్యపెట్టి నిందితులను కాపాడేందుకు ఆమె ప్రయత్నిస్తున్నట్టుగా కనిపిస్తున్నదని అన్నారు. ఇటీవల మమతా బెనర్జీ ప్రధానికి రాసిన లేఖలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధించేలా కఠిన చర్యలు చేపట్టాలని కోరారని మంత్రి గుర్తుచేశారు. ఇవాళ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహిళా హెల్ప్‌లైన్ బెంగాల్‌లో అమలు కావడం లేదని కేంద్ర మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

మహిళా హెల్ప్‌లైన్ పనిచేస్తే ఏ మహిళ ఇబ్బందుల్లో ఉన్నా హెల్ప్‌లైన్‌కు కాల్ చేస్తే వెంటనే 112 ఎమర్జెన్సీ నెంబర్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తారని చెప్పారు. ఆపై సమగ్రమైన పద్ధతిలో అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టే వెసులుబాటు ఉంటుందని అన్నారు. ఈ హెల్ప్‌లైన్ ఆవదలో ఉన్న ఎందరో మహిళలకు ఉపయోగపడిందని కేంద్ర మంత్రి అన్నపూర్ణ దేవి వివరించారు.


ఆహ్వానం
లాల్ నీల్
స్ఫూర్తి ప్రదాతలు
పుస్తక ఆవిష్కరణ
సభాధ్యక్షులు
భూపతి వెంకటేశ్వర్లు
తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు
పుస్తక ఆవిష్కర్తలు
బి.వి రాఘవులు గారు
సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో మెంబర్
కాకి మాధవ రావు గారు
మాజీ చీఫ్ సెక్రటరీ (ఉమ్మడి రాష్ట్రం)
చంద్రకుమార్ గారు
మాజీ హైకోర్టు జస్టిస్
పుస్తక పరిచయం
ఎస్. వినయ కుమార్
కార్యదర్శి ఎస్‌బికె
స్వాగతం
తంగిరాల చక్రవర్తి
రచయిత స్పందన
జి. రాములు
పుస్తక రచయిత
సమీక్షలు
ప్రొ. నందిమాస స్

అర్హులందరికి ఉచిత విద్యుత్, నీటి సరఫరా చేయాలి : ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్, ఆగష్టు 29 :అర్హులందరికి ఉచిత విద్యుత్ ఉచిత నీటి సరఫరాను వర్తింప చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బేగంపేటలోని జవహర్ జనతా, భర్తన్ కాంపౌండ్‌లలో గురువారం పర్యటించారు. విద్యుత్ బిల్లులు, నల్లా బిల్లులు చెల్లించాలంటూ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..జీరో విద్యుత్ బిల్లు, ఉచిత నీటి సరఫరా చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇప్పుడు బిల్లులు చెల్లించాలని పేద ప్రజలను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. అర్హులైన వారు బిల్లులు చెల్లించొద్దని ఎమ్మెల్యే సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో బస్తీలలో పారిశుధ్య నిర్వహణను నిత్యం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా మురుగు నీరు నిల్వలేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.

రోడ్ల భద్రతకు ప్రాధాన్యం.. ప్రమాదాల నివారణకు ప్రణాళికలు: మేడ్చల్ కలెక్టర్

మేడ్చల్,ఆగస్టు 28 : రోడ్ల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాల నివారణకు ప్రణాళికలు రూపొందించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ట్రాఫిక్, మున్సిపాలిటీ, ఆర్‌అండ్‌బీ, ఎన్‌హెచ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్లపై వర్షపునీరు నిలువకుండా చర్యలు, ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి నివారణకు ప్రణాళికలు రూపొందించాలని, రహదారుల వెంట వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్లపై అవసరమైన ప్రాంతాల్లో కల్వర్టులు నిర్మించాలని, రోడ్డు పక్కన ఉన్న నాలాలను క్లియర్ చేయాలని, రహదారి భద్రత అనే అంశాలపై పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికగుప్తా, అధికారులు పాల్గొన్నారు.

అనుభవ్ పురస్కారాలను ప్రదానం చేయనున్న కేంద్ర మంత్రి డా॥జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :ప్రధానమంత్రి ఆదేశాల మేరకు పింఛను, పింఛనుదారుల సంక్షేమ శాఖ (డిఓపిపిడబ్ల్యు) 2015 మార్చిలో 'అనుభవ్' పేరుతో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించింది. పదవీ విరమణ చేస్తున్న/ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమ సర్వీస్ కాలంలో సాధించిన గణనీయమైన విజయాలను ప్రదర్శించడానికి ఇది ఒక వేదికగా నిలుస్తోంది.

2016లో ప్రారంభమైన ఈ పురస్కారాల ప్రదానం, 28 ఆగస్టు 2024 న 7వ అనుభవ్ అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించనుంది. ఇప్పటి వరకు 6 వేడుకల్లో 54 అనుభవ్ పురస్కారాలు, 09 జ్యూరీ సర్టిఫికెట్లు ప్రదానం చేయడం జరిగింది.

ఈ ఏడాది, 22 మంత్రిత్వ శాఖలు, విభాగాల నుండి వివిధ రచనలు ప్రచురించారు, వీటిలో అత్యుత్తమ రచనలకు ఐదింటికి అనుభవ్ పురస్కారాలు, 10 జ్యూరీ సర్టిఫికేట్లను సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ ప్రదానం చేయనున్నారు. మొత్తం 15 మంది అవార్డు గ్రహీతల్లో 33 శాతం మంది మహిళా ఉద్యోగులే కావడం 'అనుభవ్' చరిత్రలోనే అత్యధికం కావడం విశేషం. ఇది పాలనలో పెరుగుతున్న మహిళల పాత్ర, సహకారాన్ని సూచిస్తోంది. 15 మంది అవార్డు గ్రహీతల వృత్తిపరమైన విజయాలను వివరిస్తూ, డిఓపిపిడబ్ల్యు ఒక లఘు చిత్రాన్ని, కేంద్ర సహాయ మంత్రి డా. జితేంద్రసింగ్ అధ్యక్షతన, పెన్షన్, పింఛనుదారుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 55వ ప్రీ రిటైర్మెంట్ కౌన్సెలింగ్ కార్యశాలను ఆగస్టు 28వ తేదీన విజ్ఞాన్ భవన్‌లోని ప్లీనరీ హాలులో నిర్వహిస్తారు.

పదవీ విరమణ చేయబోయే అధికారులకు పదవీ విరమణ ప్రక్రియలో వెసులుబాటు కల్పించేందుకు , పెన్షన్, పింఛనుదారుల సంక్షేమ శాఖ సుపరిపాలనలో భాగంగా దేశవ్యాప్తంగా ప్రీ రిటైర్మెంట్ కౌన్సెలింగ్ (పిఆర్‌సి) కార్యశాలలను నిర్వహిస్తోంది. భారత ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న ఈ కార్యశాల పెన్షనర్ల సులభతర జీవనం' దిశలో ఒక విప్లవాత్మక ముందు అడుగుగా చెప్పవచ్చు. ఇందులో పదవీ విరమణ పొందనున్న ఉద్యోగులకు పదవీ విరమణ ప్రయోజనాలు, పెన్షన్ మంజూరు ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేస్తారు.

పదవీ విరమణ చేసే ఉద్యోగుల బదిలీ సజావుగా సాగేందుకు భవిష్య పోర్టల్, ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్, పదవీ విరమణ ప్రయోజనాలు, ఫ్యామిలీ పెన్షన్, సీజీహెచ్ఎస్ చట్టాలు, ఆదాయ పన్ను చట్టాలు, అనుభవ్, డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్, పెట్టుబడి అవకాశాలు, తదితర అంశాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. పదవీ విరమణకు ముందు అనుసరించాల్సిన ప్రక్రియ, నింపాల్సిన ఫారాల గురించి, పదవీ విరమణ అనంతరం వారికి లభించే ప్రయోజనాల గురించి సమాచారం అందించడానికి ఈ కార్యక్రమాలను రూపొందించారు.

పదవీ విరమణ పొందిన వారు తమ రిటైర్మెంట్ నిధులను, పెట్టుబడిని సకాలంలో ప్లాన్ చేసుకోవడానికి వీలుగా వివిధ పెట్టుబడి మార్గాలు, వాటి ప్రయోజనాలు, ప్రణాళికలకు సంబంధించి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సిజిహెచ్ఎస్ వ్యవస్థ, సీజిహెచ్ఎస్ పోర్టల్, అందించిన సౌకర్యాలు, సిజిహెచ్ఎస్ ప్రయోజనాలను పొందడానికి అనుసరించాల్సిన విధానాలపై కూడా వివరణాత్మక కార్యక్రమం ఉంటుంది.

వీ రిటైర్‌మెంట్ కౌన్సెలింగ్ కార్యశాలలో భాగంగా "బ్యాంక్స్ ఎగ్జిబిషన్" కూడా నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం 18 పెన్షన్ పంపిణీ బ్యాంకులు పాల్గొంటాయి. పింఛనుదారులకు సంబంధించిన అన్ని బ్యాంకింగ్ సేవలను భాగస్వాములకు అందుబాటులోకి తీసుకురానున్నారు. పదవీ విరమణ చేసిన వారికి పింఛను ఖాతా తెరవడం, వారికి అనువైన వివిధ పథకాల్లో పెన్షన్ నిధులను పెట్టుబడిగా పెట్టడంపై బ్యాంకులు వారికి మార్గనిర్దేశం చేస్తాయి.

సుమారు 1,200 మంది అధికారులు 31 మార్చి 2025 నాటికి పదవీ విరమణ చేయనున్నారు. వీరందరికీ ఈ ప్రీ రిటైర్మెంట్ కౌన్సెలింగ్ కార్యశాల ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని అధికారులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు సజావుగా, సౌకర్యవంతమైన సేవలను అందించడానికి సుపరిపాలనలో భాగంగా మంత్రిత్వ శాఖ ఇటువంటి కార్యశాలలను నిర్వహిస్తోంది. పదవీ విరమణ తర్వాత కూడా వారు అన్ని ప్రయోజనాలను పొందడానికి వీలుగా ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాల గురించి వారికి తెలియజేయడానికి మంత్రిత్వ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోంది.

పెన్షన్, పింఛనుదారుల సంక్షేమ శాఖ 11వ దేశవ్యాప్త పెన్షన్ అదాలత్‌ను 28 ఆగస్టు 2024వ తేదీన న్యూఢిల్లీలో నిర్వహిస్తారు. సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ అధ్యక్షత వహిస్తారు.

పింఛనుదారుల ఫిర్యాదుల పరిష్కారం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశం. పెన్షనర్ల ఫిర్యాదుల సత్వర పరిష్కారం కోసం మంత్రిత్వ శాఖ ద్వారా పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నారు, దీనిలో అనేక మంది భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకువచ్చి అక్కడికక్కడే పరిష్కరిస్తారు. దేశవ్యాప్తంగా అన్ని పెన్షన్ అదాలత్‌ల లో 17,760 కేసులను పరిష్కరించారు. (పరిష్కార రేటు 74 శాతం).

11వ పెన్షన్ అదాలత్ దీర్ఘకాలంగా వాయిదాలో ఉన్న సూపర్ సీనియర్స్ పెన్షన్ కేసుల పరిష్కారంపై దృష్టి సారిస్తుంది. పెన్షన్ అదాలత్ లో హోం మంత్రిత్వ శాఖ, రక్షణ శాఖ, ఆర్థిక శాఖ, వాణిజ్య మంత్రిత్వ శాఖ, మాజీ సైనికుల సంక్షేమ శాఖ, గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖతో సహా 22 మంత్రిత్వ శాఖలు, విభాగాలు ఇందులో పాల్గొంటాయి. మంత్రిత్వ శాఖలకు సంబంధించిన 298 కేసులపై చర్చిస్తారు.

పింఛనుదారులు, వయోవృద్ధుల కోసం కామన్ సింగిల్ విండో పోర్టల్‌ను అందించడానికి భవిష్య ప్లాట్‌ఫాంను ప్రాతిపదికగా తీసుకొని పెన్షన్, పింఛనుదారుల సంక్షేమ శాఖ "ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్"ను అభివృద్ధి చేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పటికే తమ పెన్షన్ పోర్టళ్లను ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టళ్లతో అనుసంధానించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ సమావేశం ద్వారా ఈ బృందంలో చేరనుంది. ప్రస్తుతం ఈ బ్యాంకులు నెలవారి పెన్షన్ స్లిప్, లైఫ్ సర్టిఫికేట్ స్థితి, పెన్షనర్ సబ్మిషన్ ఫారం 16, చేల్లించిన పెన్షన్ బకాయిలు, డ్రా చేసిన వివరాలు అనే 4 సౌకర్యాలను అందిస్తున్నాయి. ఏకీకృత వినియోగదారు అనుభవం కోసం అన్ని పెన్షన్ డిస్ట్రిబ్యూటింగ్ బ్యాంకులను ఈ పోర్టల్‌తో అనుసంధానం చేయడమే మంత్రిత్వ శాఖ లక్ష్యం.

ఆర్ఐఎన్ఎల్, ఐఓసీఎల్ మధ్య ఎంఓయూ

5 సంవత్సరాలపాటు హైడ్రాలిక్, లూబ్రికేటింగ్ నూనెలు, గ్రీజుల సరఫరా

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి చెందిన కార్పొరేట్ సంస్థ ఆర్ ఐ ఎన్ ఎల్ పరిపాలనా భవనంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఈ రోజు జరిగిన ఒక సాధారణ కార్యక్రమంలో ఆర్.ఐ.ఎన్.ఎల్ కీ, ఐఓసిఎల్ మధ్యన ఒక అవగాహన ఒప్పంద పత్రం (ఎంఓయు)పై సంతకాలు జరిగాయి. దీని ప్రకారం, 2024 నుండి 2029 వరకు అంటే 5 సంవత్సరాల కాలంపాటు హైడ్రాలిక్, లూబ్రికేటింగ్ నూనెలు, గ్రీజులను ఆర్ ఐ ఎన్ ఎల్ కు... ఐఓసీఎల్ సరఫరా చేస్తుంది.

ఎంఓయూ పత్రాలను ఆర్ఐఎన్ఎల్ అధికారి శ్రీ ఎకె బాగ్చి, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) , అదనపు ఛార్జ్ డైరెక్టర్ (ఆపరేషన్స్), ఐఓసీఎల్ అధికారి శ్రీ బి ఎన్ అనిల్ కుమార్, ఈడీ అండ్ స్టేట్ హెడ్ (టిపి ఎస్ ఓ- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆఫీస్) ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఉదయ్ కుమార్, ఈడీ (ల్యూబ్స్), ఐఓసీఎల్, శ్రీ. యు. శ్రీధర్, సీజీఎం (వర్క్స్) ఇంఛార్జి, ఆర్ ఐ ఎన్ ఎల్, శ్రీ వివి సోమరాజు, జిఎం (ఎంఎం) అండ్ ఇంఛార్జి హెచ్ ఓడి, ఎంఎం, ఆర్ ఐ ఎన్ ఎల్, శ్రీ ఆర్. సుందర నారాయణన్ సీజీఎం (ల్యూబ్స్), టిఏపిఎస్ ఓ, ఐఓసిఎల్ జిఎం (ల్యూబ్స్), శ్రీ ఎన్ వివిస్ మూర్తి , జిఎం (ల్యూబ్స్), ఐఓసిఎల్, శ్రీ జయశంకర్ వరిక్కట్, జిఎం, టిఏపిఎస్ ఓ, ఐఓసిఎల్, ఇంకా ఆర్ ఐ ఎన్ ఎల్, ఐఓసీ ఎల్ సంస్థలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆర్ఐఎన్ఎల్ కు చెందిన డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) , అడిషనల్ ఛార్జ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) అయిన శ్రీ ఎకె బాగ్చి మాట్లాడుతూ ఆర్ఐఎన్ఎల్ డ ఐఓసిఎల్ మధ్యన కుదిరిన ఈ ఎంఓయు అనేది జాతి నిర్మాణానికి వివిధ పరిశ్రమల ప్రగతిశీల సహకారం ఎలా దోహదం చేస్తుందో తెలియజేయడానికి ఒక ప్రమాణంగా నిలుస్తుందని అన్నారు.

ఆర్ఐఎన్ఎల్ అమలు చేస్తున్న కఠినమైన కార్యాచరణ అవసరాలను తీర్చగలిగేలా క్లిష్టమైన, కీలకమైన అంశాల్లో లూబ్రికెంట్ల కు సంబంధించిన అనేక క్లిష్టమైన గ్రేడ్‌లను అభివృద్ధి చేసినందుకు శ్రీ ఐఓసీఎల్ కు శ్రీ ఏకె బాగ్చీ కృతజ్ఞతలు తెలిపారు.

ఐఓసీఎల్ ఈడీ (ల్యూబ్స్) శ్రీ ఆర్. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఆర్ ఐ ఎన్ ఎల్ కు , ఐఓసిఎల్ కు మధ్య కుదిరిన అవగాహన ఒప్పందాన్ని అత్యంతకీలకమైనదిగా అభివర్ణించారు. ఆర్ఐఎన్ఎల్, ఐఓసీఎల్ మధ్య 3 దశాబ్దాలకు పైగా దీర్ఘకాల అనుబంధం ఉందని అన్నారు. పరస్పర నమ్మకం, వృత్తిపరమైన అత్యున్నత సామర్థ్యం దీనికి కారణమని ఆయన అన్నారు.

ఆర్ఐఎన్ఎల్ కు, ఐఓసీఎల్ కు మధ్యన మొదటి ఎంఓయు 1994-95 మధ్యన కుదిరిన విషయం గమనార్హం. ఈ ఎంఓయు అనేది ఆర్ఐఎన్ఎల్ అవసరాలను తీర్చడానికి వీలుగా ఐఓసిఎల్ నుండి ఎలాంటి అవాంతరాలు లేకుండా, నిరంతరం లూబ్రికెంట్ల సరఫరా జరిగేలా విశాఖ స్టీల్ ప్లాంటుకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఐఓసీఎల్ అనేది విశాఖపట్నం ఆర్ఐఎన్ఎల్ ఉక్కు కర్మాగారానికి లూబ్రికేషన్ విభాగంలోను, క్లిష్టమైన, భారీ హైడ్రాలిక్, ల్యూబ్ వ్యవస్థల విషయంలోను, మొత్తం భారీ ఆయిల్ నిర్వహణ, వినియోగ ఆయిల్ నిర్వహణలోను సాంకేతిక మద్దతును అందిస్తుంది.

ఐఓసిఎల్ సంస్థ.. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అధికారులకు ఫరీదాబాద్‌లోని ఐఓసిఎల్- ఆర్ అండ్ డి కేంద్రంలో శిక్షణను అందిస్తుంది. ఈ శిక్షణ లూబ్రికెంట్ల వినియోగాన్ని తగ్గించడానికి, ల్యూబ్ వినియోగానికి సంబంధించిన ఉత్తమ స్థాయిలను నిర్వహించడానికి ఆర్ఐఎన్ఎల్ కు సహాయపడుతుంది.

ప్రొటోకాల్‌ను విస్మరిస్తున్న కాంగ్రెస్.. అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు: ఎమ్మెల్యే మాగంటి

హైదరాబాద్, ఆగష్టు 29 :రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొటోకాల్‌ను విస్మరిస్తున్నదని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ విమర్శించారు. ప్రొటోకాల్‌కు తిలోదకాలు ఇవ్వడంపై అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. బుధవారం శ్రీనగర్ కాలనీ డివిజన్ నవోదయ కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ విషయంలో హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం బేఖాతరు చేస్తున్నదన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి చెక్కులను పంపిణీ చేసేవారమన్నారు. డివిజన్ల వారీగా సభలు పెట్టి లబ్ధిదారులకు చెక్కులతో పాటు బహుమతులనూ ఇచ్చానని గుర్తుచేశారు. ఇప్పుడు ఈ చెక్కులను ఆయా ఎమ్మార్వో కార్యాలయాల్లోనే ఇవ్వాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించినట్లు అధికారులు అంటున్నారన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోనే పెద్దదైన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 4 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, బాలానగర్, అమీర్‌పేట, ఖైరతాబాద్, షేక్‌పేట్ మండలాలు ఉన్నాయన్నారు.

పేద ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాలంటే రవాణా ఖర్చులవుతాయన్నారు. ఖైరతాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారులు షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి లబ్ధిదారుల నుంచి ఒక్కొక్కరి నుంచి రూ.10వేలు వసూలు చేస్తున్నట్లు ప్రజలు తన దృష్టికి తెచ్చారని, అవినీతికి తావులేకుండా గతంలోనే మాదిరిగానే ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ జలవనరులశాఖ మెకానికల్ విభాగం సలహాదారుడిగా కన్నయ్యనాయుడు

అమరావతి, ఆగష్టు 29 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర జలవనరులశాఖ మెకానికల్ సలహాదారుడ ిగా కన్నయ్యనాయుడు ను నియమించింది. ఈ మేరకు గురువారం నియమక ఉత్వర్వును జారీ చేసింది. ఇటీవల తుంగభద్ర డ్యాంకు చెందిన ఒక గేట్ కొట్టుకుపోయి నీరంతా సముద్రంలో కలిసి పోయింది. ఈ పరిస్థితుల్లో నీటిపారుదల రంగానికి చెందిన సీనియర్ ఇంజినీర్ కన్నయ్యనాయుడు సేవలను ప్రభుత్వం వినియోగించుకుంది.

తుంగభద్ర డ్యామ్‌లో గల్లంతైన 19వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ ఏర్పాటు దగ్గరుండి చేయించి నీటి వృథాను అడ్డుకున్నారు. డ్యాంల గేట్లు తయారీలో నైపుణ్యం ఉన్న సాగునీటి నిపుణులు కన్నయ్య నాయుడిని చంద్రబాబుతో పాటు మంత్రులు సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల గేట్ల విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం కన్నయ్యనాయుడిని సలహాదారుడిగా నియమించింది. ప్రాజెక్టు గేట్ల నిర్వహణలో ఆయన ప్రభుత్వానికి సలహాలు ఇవ్వనున్నారు

పేదలకు ఆధునిక వైద్య సేవలు అందాలి : డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, ఆగష్టు 29 :పేదలకు ఆధునిక వైద్య సేవలు అందించాలని, రోగిని ప్రేమతో ఆదరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కఅన్నారు.

గురువారం కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చిరంజీవి వాస్కులర్, మల్టీ స్పెషల్ వైద్యశాలను భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నేడు వైద్యం ఖరీదైనదని, పేదలకు సైతం ఆధునిక వైద్యసేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

డాక్టర్ వృత్తి గొప్పదని, డాక్టర్లు సేవాదృక్పదంతో పనిచేయాలని, రోగిని ప్రేమతో ఆదరించాలన్నారు. హైదరాబాద్ నగరం అన్ని రంగాలలో పురోగతిని సాధించిందని, విద్యా, వైజ్ఞానిక, టెక్నాలజీ, వైద్య రంగాలలో విశేషంగా పురోగమిస్తుందన్నారు. కార్యక్రమంలో వైద్యశాల చైర్మన్, వాస్కులర్ సర్జన్ కె.సంజీవరావు, స్కిన్ స్పెషలిస్ట్ పొన్నాడ శిల్ప , ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు వంశీకృష్ణ, స్థానిక రాజకీయ నాయకులు, సినిమా నటులు, దర్శకులు పాల్గొన్నారు.

పార్కిన్సన్స్ వ్యాధి కోసం ఔషధ మోతాదును సరిచేసే కొత్త స్మార్ట్ సెన్సార్

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :పార్కిన్సన్స్ వ్యాధి చికిత్సకు ఉపయోగపడే స్మార్ట్‌ఫోన్ ఆధారిత ఫ్లోరోసెన్స్ టర్న్-ఆన్ సెన్సార్ వ్యవస్థను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఇది సరసమైన, సులభంగా వినియోగించగల పోర్టబుల్ వ్యవస్థ. శరీరంలో ఎల్-డోపా ఏకాగ్రతను కచ్చితత్వంతో గుర్తించడానికి ఈ సెన్సార్ ఉపయోగపడుతుంది. తద్వారా వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించడానికి ఎంత మోతాదులో ఔషధం అవసరమో నిర్ణయించడానికి సాయపడుతుంది.

నాడీ కణాలు నిరంతరం తగ్గుతుంటే పార్కిన్సన్స్ వ్యాధిగా గుర్తిస్తారు. దీని వల్ల శరీరంలో డొపమైన్(న్యూరోట్రాన్స్‌మిట్టర్) స్థాయిలు గణనీయంగా తగ్గిపోతాయి. ఎల్-డోపా అనేది మన శరీరంలో పార్కిన్సన్స్ వ్యాధికి వ్యతిరేకంగా పని చేసే డొపమైన్‌లా మారే ఒక రసాయనం.

డొపమైన్ లోపాన్ని భర్తీ చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. ఎల్-డోపాను సరైన మోతాదులో శరీరానికి ఇచ్చినన్ని రోజులు ఈ వ్యాధి నియంత్రణలో ఉంటుంది. అయితే, పార్కిన్సన్స్ వ్యాధికి రోగుల వయస్సు పెరుగుతున్న కొద్దీ తీవ్రమయ్యే లక్షణం ఉంది. దీంతో నాడీకణాలు కోల్పోవడం పెరిగిన కొద్దీ ఎల్-డోపా అవసరం కూడా పెరుగుతుంది.

ఎక్కువగా ఎల్-డోపా ఇవ్వడం డ్యైస్కినేసియా, పారానోయా, ఆర్థోస్టాటిక్ హైపోటెన్షన్, జీర్ణాశయ వ్యాధి, మతిభ్రమ వంటి తీవ్ర దుష్ప్రభావాలకు దారి తీయొచ్చు. పార్కిన్సన్స్ లక్షణాలు పునరావృతం అయ్యే అవకాశాలు సైతం కొంత వరకు ఉన్నాయి.

చికిత్సలో ఎల్-డోపా సరైన మోతాదులోనే తీసుకోవాల్సిన ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుంటే జీవ సంబంధ ద్రవ్యాల్లో ఎల్-డోపాను పర్యవేక్షించేందుకు సులువైన, తక్కువ ధరతో, సున్నితమైన, వేగంగా గుర్తించే పద్ధతిని అభివృద్ధి చేయడం తప్పనిసరి.

జీవనంబంధ నమూనాల్లో ఎల్-డోపా స్థాయిలు తక్కువ ఉన్నప్పుడు వెంటనే గుర్తించే అందుబాటులోని, సులువుగా వినియోగించగల, పోర్టబుల్ స్మార్ట్‌ఫోన్ ఆధారిత ఆప్టికల్ సెన్సార్ వ్యవస్థను కేంద్ర శాస్త్ర, సాంకేతిక విభాగానికి చెందిన స్వయం ప్రతిపత్తి గల సంస్థ అయిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ(ఐఎఎస్ఎస్‌టి) ఇటీవల అభివృద్ధి చేసింది. ఫ్లోరెసెన్స్ టర్న్ ఆన్ యాంత్రిక విధానాన్ని ఉపయోగించి ఈ వ్యవస్థను తయారుచేసింది.

బాంబిక్స్ మోరి అనే పట్టుగూళ్ల నుంచి సేకరించిన సిల్క్-ఫైబ్రాయిన్ ప్రొటీన్‌ను తగ్గించిన గ్రాఫేన్ ఆక్సైడ్ నానోపార్టికళ్ల ఉపరితలంపై నానోలేయర్‌గా వేసి ఈ సెన్సార్‌ను తయారుచేశారు. ఈ వ్యవస్థ అత్యుత్తమ ఫోటోల్యూమినిసెన్స్ లక్షణాలు కలిగిన కోర్-షెల్ గ్రాఫేన్ ఆధారిత పరిమాణ బిందువులను ఏర్పాటయ్యేలా చేస్తుంది. ఇది రక్తంలోని ప్లాస్మాతో పాటు చెమట, మూత్రం వంటి నమూనాలలో 5 ?ఓ నుంచి 35 ?ఓ స్థాయి వరకు ఎల్-డోపాను సమర్థవంతమైన ఫ్లోరోసెంట్ టర్న్ఆ-న్ సెన్సార్ గుర్తించేలా చేస్తుంది. వరుసగా 104.04 నిఓ పరిమితుల్లో గుర్తించేందుకు వీలుంటుంది.

5వీ స్మార్ట్‌ఫోన్ చార్జర్‌తో పని చేసే 365ఎన్ఎం ఎల్ఈడీకి జతచేసే ఎలక్ట్రిక్ సర్క్యూట్ ఉండే స్మార్ట్‌ఫోన్ ఆధారిత ఎలక్ట్రానిక్ పరికరాన్ని పరిశోధకులు రూపొందించారు. బయటి నుంచి వెలుతురు పడకుండా ఈ మొత్తం వ్యవస్థ ఒక చీకటి అరలో ఉంటుంది. సెన్సార్ ప్రోబ్‌ను 365 నిఎ ఎల్ఈడీతో ప్రకాశింపజేసి, స్మార్ట్‌ఫోన్ కెమెరాతో చిత్రాలను తీయడం ద్వారా సెన్సింగ్ ప్రక్రియలో రంగులు మారతాయి. ఈ చిత్రాల ఆర్‌జీబీ లెక్కలను ఉపయోగించి మొబైల్ యాప్ ద్వారా ఎల్-డోపా ఏకాగ్రతను గుర్తించవచ్చు. అధునాతన పరికరాలు లేని మారుమూల ప్రాంతాల్లో అక్కడికక్కడే ఉపయోగించడానికి ఈ సులభంగా, తక్కువ ధరతో, వేగంగా పరీక్ష చేసే పరికరం చాలా కీలకం.రోగి జీవసంబంధ నమూనాల్లో ఎల్-డోపా స్థాయిలు తక్కువగా ఉన్నాయని గుర్తించినప్పుడు, వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించడానికి అవసరమైన మోతాదును అందించేందుకు ఈ సెన్సార్ ఉ 95.14 నిఓ, 93.81 నిఓ, పయోగపడుతుంది.

నేడు 'ఫిజికల్ సెక్యూరిటీ సమ్మిట్-2024'

హైదరాబాద్, ఆగష్టు 29 :అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో ప్రైవేట్ సెక్యూరిటీ అవసరాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ఈ నేపథ్యంలో ఈ నెల 30న హైదరాబద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో నేషనల్ ఫిజికల్ సెక్యూరిటీ సమ్మిట్-2024ను నిర్వహిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. హెచ్‌సీ ఎస్‌సీకి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ చైర్మన్‌గా వ్యవహరిస్తుండగా, కన్వీనర్‌గా అదనపు కమిషనర్(లా అండ్ ఆర్డర్) విక్రమ్ సింగ్ మాన్, సెక్రటరీ జనరల్‌గా శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా చైర్మన్, జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ ఫిజికల్ సెక్యూరిటీ ఫోరం ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో నిర్వహిస్తున్న ఈ సమ్మిట్‌ను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్

అల్ఫోర్స్‌లో ఘనంగా జయహో ఖేల్ భారత్ జయహో ధ్యాన్ చంద్

కరీంనగర్, ఆగష్టు 29 : (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్, ఆగస్ట్ 29: కరీంనగర్ పట్టణంలోని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జయహో ఖేల్ భారత్ జయహో ధ్యాన్ చంద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి ధ్యాన్చంద్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి, వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూభారతదేశ క్రీడారంగానికి వారు చేసిన కృషి ఎనలేనిదన్నారు. ప్రత్యేకంగా హాకీ క్రీడకు ప్రాచుర్యం తేవడంలో కీలక పాత్ర పోషించి హాకీ క్రీడకు నిర్వచనంగా మారారని వారు చెప్పారు. వారి అకుంఠిత దీక్షతో భారతహాకి ఎన్నో మైలు రాయిలు దాటిందని ప్రత్యేకంగా హాకీ క్రీడకు వన్నె తేవడంలో కీలకంగా వ్యవహరించారని, వివిధ స్థాయిలలో భారతదేశ కీర్తి ప్రతిష్ఠలను రెట్టింపు చేశారని గుర్తు చేశారు.

తనదైన శైలిలో, పోరాట పటిమతో చాలా కృషి చేసి వరుసగా మూడు బంగారు పతకాలను కైవసం చేసుకొని చరిత్ర సృష్టించారని, అతితక్కువ సమయంలోనే భారత క్రీడారంగానికి దిక్సూచిగా మారి అఖండ విజయాలను నమోదు చేశారని గుర్తు చేశారు. నేటికి వారి క్రీడా విధానాలను, పద్ధతులను చాలా దేశాల్లో ఆచరిస్తుంటారని, మన దేశంలో వారిని చాలా ఆదర్శంగా తీసుకుంటారని కొనియాడారు.

ఇటీవల కాలంలో నిర్వహింపబడిన ఒలంపిక్సో భారత క్రీడాకారులు ప్రదర్శించిన క్రీడా స్ఫూర్తి స్ఫూర్తిని నింపిందని, ప్రేరేపించినదని చెప్పారు. ధ్యాన్చంద్ గారి సేవలను గౌరవిస్తు వారు అందించిన విజయాలకు గౌరవంగా కేంద్ర ప్రభుత్వం వారి గౌరవార్థమై వారి పేరు మీద క్రీడాకారులకు అవార్డులను ప్రదానం చేస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరు వారు చూపిన మార్గాన్ని అనుసరించాలని తెలుపబడినటువంటి మార్గదర్శకాలను పాటించి ఘనవిజయాలను నమోదు చేయాలని, చరిత్రను తిరగరాయాలని కోరారు.

వేడుకలలో భాగంగా విద్యార్థులను వివిధ విభాగాలుగా విభజించి వివిధ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఫుట్బాల్, వాలిబాల్, త్రోబాల్, కబడ్డి, ఖోఖో, టెన్నికాయిట్, బాస్కెట్బాల్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. చాలా మంది విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఆదర్శంగా నిలవడమే కాకుండా విజేతలుగా నిలిచారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడంలో కీలకంగా వ్యవహరిస్తున్న, పోటీల నిర్వహణకు బాధ్యతలను నిర్వర్తిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రత్యేకంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి క్రీడా జ్యోతి, విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ఫాస్ట్ చాలా స్ఫూర్తినింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

2024-25లో 7.12 శాతం వృద్ధితో 370 మిలియన్ టన్నులకు చేరిన దేశీయ బొగ్గు ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఆగష్టు 29 :2024 ఆగస్టు 25 వరకు నమోదైన లెక్కల ప్రకారం దేశంలోని మొత్తం బొగ్గు ఉత్పత్తిలో ఆ శాఖ పురోగతి సాధించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి అగస్టు 25 నాటికి సంచిత బొగ్గు ఉత్పత్తి గణనీయంగా పెరిగి 370.67 మిలియన్ టన్నులకు చేరుకుంది. 2023-24లో ఇదే కాలంలో నమోదైన 346.02 మిలియన్ టన్నుల ఉత్పత్తితో పోల్చితే ఇది 7.12% వృద్ధికి సమానం.

మొత్తం బొగ్గు పంపిణీ కూడా గణనీయంగా పెరిగింది. 2024-25లో ఆగస్టు 25 నాటికి ఇది 397.06 మిలియన్ టన్నులకు చేరుకుంది. అందుకు ముందు ఏడాది పంపిణీ అయిన 376.44 మిలియన్ టన్నులతో పోలిస్తే ఇది 5.48 శాతం వృద్ధిని నమోదు చేసింది.

2024-25లో ఆగస్టు 25 నాటికి 325.97 మిలియన్ టన్నులు బొగ్గు.. విద్యుత్ రంగానికి పంపిణీ అయింది. అంతకుముందు సంవత్సరం ఇదే సమయంలో ఇది 313.44 మిలియన్ టన్నులుగా ఉంది. 01 ఏప్రిల్ 24 నాటికి టీపీపీల వద్ద 47 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వతో ఆర్థిక సంవత్సరం ప్రారంభించినప్పటికీ ఈ వృద్ధి నమోదు కావటం విశేషం. దీనివల్ల విద్యుత్ రంగ ఇంధన అవసరాలకు అనుగుణంగా బొగ్గు సరఫరా స్థిరంగా జరగనుంది.

2024 ఆగస్టు 25 నాటికి గనుల వద్ద, టీపీపీలు, రవాణాలో ఉన్న బొగ్గు మొత్తం నిల్వ 121.57 మిలియన్ టన్నులకు చేరుకుంది. అంతక్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన 89.28 మిలియన్ టన్నుల నిల్వతో పోలిస్తే ఇది 36.2 శాతం అధికం. ఆగస్టు 25 నాటికి టీపీపీ(డీసీబీ)ల వద్ద బొగ్గు నిల్వలు 37.55 మిలియన్ టన్నులుగా ఉన్నాయి. ఇది గత సంవత్సరం 29.47 మిలియన్ టన్నుల నిల్వతో పోలిస్తే 27.41% గణనీయమైన వృద్ధిని తెలుపుతోంది.

అధికంగా ఉన్న ఈ బొగ్గు నిల్వలను చూసినపుడు, నల్ల బంగారం సరఫరా పుష్కలంగా ఉండాలన్న బొగ్గు మంత్రిత్వ శాఖ నిబద్ధతను తెలియజేస్తోంది.

అంతర్జాతీయ కరాటే పోటీలలో సీఎస్కెఐ క్రీడాకారులకు పతకాలు

కరీంనగర్, ఆగష్టు 29 : (నేటినిజం ప్రతినిధి) ఈనెల 24, 25వ తేదీలలో కర్ణాటకలోని శివ మొగ్గలో జరిగిన అంతర్జాతీయస్థాయి కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ పోటీలలో కరీంనగర్ నగరం నుంచి కాంటినెంటల్ కరాటే డో ఇండియా నేషనల్ అకాడమీ నుంచి నలుగురు క్రీడాకారులు పాల్గొని మూడు గోల్డ్, వన్ సిల్వర్,రెండు కాంస్య పతకాలు మొత్తం ఆరు పతకాలు సాధించినట్లు సి ఎస్ కె ఐ ఇండియా చీఫ్ కాయ్ జాయింట్ సెక్రటరీ అండ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షిహాన్ ఈ శ్రీనివాస్ తెలిపారు.

బిలో 12 ఇయర్స్ బాయ్స్ ఎం ప్రసన్న కటాలో గోల్డ్, కుమితీలో కాంస్యం,వైష్ణవ్ రామ్ కటాలో గోల్డ్,కుమితీలో కాంస్యం, శ్రేయమ్స్ కటాలో సిల్వర్ మెడల్, అనాస్ కటాలో గోల్డ్ మెడల్ సాధించారు. వీరిని సీఎస్కెఐ చైర్మన్, కరాటే సంఘం జిల్లా అధ్యక్షులు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి మాడుగుల ప్రవీణ్, కోశాధికారి వంగల శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ పెద్ది సందీప్ లు అభినందించారు.

లక్కీ డిప్ ద్వారా అంగ ప్రదక్షిణ టోకెన్లు..

తిరుపతి, ఆగష్టు 29 :శ్రీవారి భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రతి శనివారం తిరుపతి అర్బన్, తిరుమల స్థానికులకు కేటాయిస్తున్న 250 శ్రీవారి ఆలయ అంగప్రదక్షిణ టోకెన్లు ఇక నుంచి లక్కీడిప్ ద్వారా కేటాయించున్నట్లు టీటీడీ తెలిపింది. ఈ అంగప్రదక్షిణ టోకెన్లు కావాల్సిన భక్తులు గురువారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు తమ ఆధార్ కార్డుతో ఆన్ లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆ తర్వాత వీరికి సాయంత్రం 5గంటలకు లక్కీడిప్ ద్వారా టికెట్లను కేటాయిస్తారు.

ఈ విధంగా లక్కీడిప్ లో టోకెన్లు తీసుకున్న భక్తులు వారి మొబైల్ కు మెసేజ్ ద్వారా సందేశం పంపిస్తారు. అలగే ఆన్ లైన్లో కూడా ఈ టోకెన్లను ఉంచుతారు. లక్కీడిప్ లో టికెట్లు పొందిన భక్తులు ఆన్ లైన్ లో రూ. 500 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. లక్కీ డిప్ లో టికెట్లు పొందిన భక్తులు మహతి కళాక్షేత్రంలో తమ ఆధార్ కార్డును చూపించాలి. శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుంచి రాత్రి 8గంటల వరకు అంగప్రదక్షిణ టికెట్లను పొందవచ్చని తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది.

క్కీడిప్ లో అంగప్రదక్షిణ టికెట్లు పొందన భక్తులు శనివారం తెల్లవారుజామున అంగప్రదక్షిణకు అనుమతి ఇస్తారు. తర్వాత భక్తులు చెల్లించిన రూ. 500 డిపాజిట్ ను తిరిగి వారి ఖాతాల్లో జమ చేస్తుంది. తిరుపతి అర్బన్, తిరుమల స్థానికులు కానీ భక్తులు లక్కీడిప్ లో అంగప్రదక్షిణ టోకెన్లు పొందినవారికి వారు చెల్లించిన రూ. 500 డిపాజిట్ టిటిడి తిరిగి చెల్లించదు. ఈ విషయాన్ని గమనించి భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేసింది టీటీడీ

సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

-చివరిరోజు ప్రధాన ర్యాలీలో బ్యాండ్ మేళా, డిజే సౌండ్ సిస్టం స్పీకర్లు, బైక్ ర్యాలీలు నిషేధించాం

-సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ అధ్యక్షుడు హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి స్పష్టం

కరీంనగర్, ఆగష్టు 29 : (నేటినిజం ప్రతినిధి) ఈద్ మీలాదున్నబి మహనీయ మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో 12 రోజుల ఆధ్యాత్మిక నడస్సులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక పోస్టర్ ను (గోడ పత్రిక) గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, మౌలానా అబ్దుల్ ఖయ్యూమ్ జియాయి మాట్లాడుతూ గత ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా ఘనమైన ఏర్పాట్లు చేశామన్నారు. సెప్టెంబర్4 నుంచి 15వరకు 12రోజులపాటు ఆధ్యాత్మిక నడస్సులు (జల్సా) ఉంటాయని తెలిపారు. ఈనెల 4న మఖ్ఫిలే నాత్, దరూద్ షరీఫ్, కరిముల్లాహ్ షా దర్గాహ్, 5న మస్జీద్ బిలాల్, 6న మస్జిద్ మహబూబియా హస్సేనీపురా, 7న మస్జిద్ నబి డాక్టర్ స్ట్రీట్, 8న శాలిమార్ ఫంక్షన్ హాల్ కశ్మీర్ గడ్డ, 9న మస్జీద్ అలీ మూర్తూజా దరూద్ మహఫిల్ హస్సేనీపురా, 10న అజం గెస్ట్ హౌజ్ ఖాన్ పుర, 11న సాలర్ చౌక్, 12న మస్జీద్ ఇమాం హౌసింగ్ బోర్డు కాలనీ, 13న దారుస్సలాం ఆమెర్ నగర్, 14న జామ మస్జీద్ ఫతే పుర, ఈఆధ్యాత్మిక నడస్సులు ఖసీదే బర్ద షరీఫ్, నాతే షరీఫ్, దరూద్ మఫ్హిల్ 6కార్యక్రమాలు మగ్రిబ్ నమాజ్ నుంచి ఇషా వరకు ఉంటాయన్నారు.

మిగతా 6జల్సాలు ఇషా నమాజ్ తర్వాత ఏర్పాటు చేశామన్నారు. చివరి రోజు మహమ్మద్ ప్రవక్త జయంతి రోజు మిలాదున్నబి సందర్భంగా నగరంలోని జామ మస్జిద్ ప్రాంగణం నుండి ర్యాలీగా బయలుదేరి వివిధ చౌరస్తాల మీదుగా టవర్ సర్కిల్, రాజీవ్ చౌక్ మీదుగా సయ్యద్ కరీముల్లాషా దర్గాహ్ వద్ద ముగుస్తుంద న్నారు. సున్ని మర్కజి మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగే ర్యాలీలో ఎలాంటి డీజే సౌండ్ సిస్టం స్పీకర్ బాక్స్ లు ఉండవని బ్యాండ్ మేళా సైతం ఉండదని బైక్ ర్యాలీలు పూర్తిస్థాయిలో తమంతట తామే స్వీయ నిషేధం పాటిస్తున్నామని స్పష్టం చేశారు.

నగరంలో నిర్వహించే బైక్ ర్యాలీకి సున్నీ మర్కజి మీలాద్ కమిటీకి ఎలాంటి సంబంధం ఉండబోదని చెప్పారు. 12 రోజుల పాటు నగరంలో జరిగే ఈకార్యక్రమాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సున్నీ ఇస్లామీయ ధార్మిక పండితులు వస్తున్నట్లు తెలిపారు.

ఈ ఆధ్యాత్మిక సదస్సులను..చివరి రోజు ర్యాలీని నగర ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అబ్దుల్ కరీం జాహిద్, ముఫ్తి అబుల్ కలాం మిస్బాహి, సయ్యద్ షా యుసుఫోద్దీన్ ఖాద్రి రియాజ్, హాఫిజ్ ఖాజా బాబా, హాఫిజ్ సోహైల్ బిన్ అబ్దుల్లా, సలావుద్దీన్ ఖాద్రి, సయ్యద్ అబ్బాస్ హుస్సేన్, యూసుఫ్ బేగ్, ఆయుబ్ ఖాన్, హాబీబుద్దిన్ ఖాద్రి, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లాలో విష జ్వరంతో వ్యక్తి మృతి

హైదరాబాద్, ఆగష్టు 29 :రాష్ట్రంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయి. రోగులతో హాస్పిటల్స్ కిటకిటలాడుతున్నాయి. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారు. తాజాగా జనగామ జిల్లా స్టేషన్ఘన్పూర్లోని మోడల్ కాలనీకి చెందిన కొరిమి ఆంజనేయులు (48) విష జ్వరంతో గురువారం మృతి చెందాడు. తాటికొండ గ్రామానికి చెందిన ఆయన జీవనోపాధి కోసం 9 పదేళ్ల క్రితం మోడల్ కాలనీకి కుటుంబంతో వచ్చి డీసీఎం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.

మూడు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతూ జనగామలోని ఏరియా హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో గురువారం 17 వేలకు ప్లేట్లెట్స్ పడిపోవడంతో నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించగా ఇంతలోనే ఆంజనేయులు మృతి చెందాడు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

కారు - వ్యాన్ ఢీ.. ముగ్గురి దుర్మరణం..



మహబూబ్నగర్, ఆగష్టు 29 : మహబూబ్ నగర్ జిల్లాలో గురువారం ఉదయం జరిగిన రోడ్డుప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. భూత్పూర్ మండలం తాటికొండ సమీపంలో జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న డీసీఎంను ఢీ కొట్టిన కారు.. దాని కిందికి చొచ్చుకుని వెళ్లింది. ప్రమాదంలో కారు ముందు భాగమంతా నుజ్జునుజ్జవ్వగా.. అందులో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారంతా తిరుపతి నుంచి కర్నూల్ మీదుగా హైదరాబాద్ కు వెళ్తుండగా.. మధ్యలో బైక్ ను తప్పించబోయి డీసీఎంను ఢీ కొట్టినట్లు తెలుస్తోంది. ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టంకు పంపారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. మృతులంతా హైదరాబాద్ కు చెందినవారిగా గుర్తించారు. ప్రాథమిక విచారణలో అతివేగమే ప్రమాదానికి కారణంగా తెలిసిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లైఫ్స్ గుడ్ స్కాలర్ షిప్ ప్రోగ్రాంను ప్రకటించిన ఎల్జీ ఎలక్ట్రానిక్స్

హైదరాబాద్, ఆగష్టు 29 : భారతదేశపు ప్రముఖ వినియోగదారు డ్యూరబుల్ బ్రాండ్ ఎల్జీ ఎలక్ట్రానిక్స్, తమ ఫ్లాగ్ షిప్ సీఎస్ఆర్ చొరవ లైఫ్స్ గుడ్ స్కాలర్ షిప్ ప్రోగ్రాంను ప్రకటించింది. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా నోయిడాలోని తమ కార్పొరేట్ కార్యాలయంలో విజయవంతంగా తమ ఫ్లాగ్ షిప్ ఉపకార వేతనం ప్రోగ్రాం మొదటి ఎడిషన్ ను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఎండీ ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా 3 సంస్థలు నుండి స్కాలర్స్ ను సన్మానించింది. గల్గోటియా యూనివర్శిటీ, జైపూరియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ లాయడ్ లా కాలేజీ.

ఈసందర్భంగా ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఎంజీ హాంగ్ జు జియాన్ మాట్లాడుతూ? తమ నిబద్ధత వినూత్నమన ఉత్పత్తులు, సేవలను అందించడానికి మించి ఉందన్నారు. అర్థవంతమైన చొరవల ద్వారా ప్రజల జీవితాల్లో వాస్తవమైన మార్పును కలిగించడానికి తాము కృషి చేస్తామన్నారు. ఆరోగ్యం అండ్ పోషకాహారం, విద్య అండ్ నైపుణ్యం వంటి వాటిపై తాము దృష్టిసారించే కీలకమైన సీఎస్ఆర్ ప్రయత్నాలుగా ఉన్నాయన్నారు. సామాజిక ప్రగతికి అండ్ ఆర్థిక సాధికారత విద్య అనేది ప్రాథమికం అని తాము విశ్వసిస్తామన్నారు.

బడ్డీ 3 స్టడీ స్పాపితులు అండ్ నీ ఈఓ అషుతోష్ బర్నవాల్ మాట్లాడుతూ?. లైఫ్స్ గుడ్ స్కాలర్ షిప్ ప్రోగ్రాం ద్వారా విద్యను మద్దతు చేయడానికి తమ నిబద్ధత కోసం తాము ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియాను ఎంతగానో ప్రశంశిస్తామన్నారు. బడ్డీ4 స్టడీలో, తాము ఈ చొరవపై సహకరించడానికి గర్విస్తున్నామన్నారు. ఇది అర్హత గల విద్యార్థులకు సాధికారత కలిగిస్తుందన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా బలహీనంగా ఉన్న విద్యార్థులు తమ విద్యాపరమైన కలలు సాకారం చేయడానికి తోడ్పడుతుందన్నారు. భారతదేశం వ్యాప్తంగా ఉన్న ప్రతిభ గల యువత మార్గంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురవకుండా నిర్ధారించడంలో ఈ ప్రోగ్రాం ఒక కీలకమైన చర్య అన్నారు.

టీఏవీఆర్ ప్రక్రియలో విజయవంతంగా శస్త్రచికిత్స

హైదరాబాద్, ఆగష్టు 29 :ఎరోటిక్ వాల్వులో ఉన్న సమస్యను ఏ విధమైన సర్జరీ లేకుండా ట్రాన్స్కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్మెంట్ (టీఏవీఆర్) తో సరి చేశారు. ఇటువంటి కేసులలో ఎరోటిక్ వాల్వును మార్చడం ద్వారా రోగి కొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చు. అయితే, ఎటువంటి సర్జరీ లేకుండా ఈ ప్రక్రియను బంజారా హిల్స్ కేర్ హాస్పిటల్ నందు సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అనూప్ అగర్వాల్ నేతృత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. గంటసేపు సాగిన ఆపరేషన్లో రోగి చలాకిగా ఉన్నట్లు తెలిపారు. ఆపరేషన్ జరిగిన వెంటనే రోగి తన బంధువులతో మాట్లాడారని, రెండు గంటల్లో ఆహారం కూడా తీసుకున్నారని చెప్పారు. ఉదయం ఐసీయూ నుంచి నడుచుకుంటూ వెళ్లారని తెలిపారు. ఆపరేషన్ జరిగిన 48 గంటల తర్వాత ఆయన్ను డిశ్చార్జ్ చేసినట్లు చెప్పారు. టీఏవీఆర్ సర్జరీ చికిత్స విధానం ఇటీవల కాలంలో కొత్తగా వచ్చిందన్నారు. రోగికి ఏ విధమైన నొప్పి లేకుండా ఈ ఆపరేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. బంజారా హిల్స్ లో కేర్ హాస్పిటల్ నందు ఇలాంటి సంతోషకరమైన కథనాలు ఎన్నో ఉన్నాయన్నారు. అత్యున్నత స్థాయిలో ఇటువంటి చికిత్స విధానాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. 72 ఏళ్ల గుప్తా (పేరు మార్చబడింది) తన కంటి ఆపరేషన్ చెకప్ లో భాగంగా ఆయనకు తీవ్రమైన ఆర్టిక్ స్టెనోసిస్ ఉన్నట్లు తెలిసింది. ఎరోటిక్ స్టెనోసిస్ అనేది గుండెలో ప్రధానమైన వాల్వు. ఇది సరిగ్గా పని చేయడం లేదని తెలిసింది. ఆయనకు ఏ విధమైన లక్షణాలు కనిపించలేదు. పెద్ద వయసు కారణంగా అలసట, ఊపిరి పీల్చుకోవడం కష్టంగా ఉండేది. ఆయనకు ఎకో డయాగ్రమ్ చేయగా ఎరోటిక్ గ్రాడియెంట్ 96 ఎంఎం హెచ్జీ ఉంది. సాధారణ వ్యక్తుల్లో ఉండే 10 ఎంఎం హెచ్జీ కంటే ఎక్కువగా ఉంది. సిటీ స్కాన్ చేయగా ఎరోటిక్ వాల్వులో కాలుష్యం నిల్వలు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. రోగ నిర్ధారణ జరిగిన తర్వాత 50 శాతం రోగులలో రెండు సంవత్సరాలలో ఈ విధంగా జరుగుతుంది. ఇటువంటి కేసులలో ఎరోటిక్ వాల్వును మార్చడం ద్వారా రోగి కొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చు. అయితే, సంప్రదాయ ఓపెన్ హార్ట్ సర్జరీ కంటే ట్రాన్స్కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్మెంట్ (టీఏవీఆర్)ను ఎంచుకున్నారు. ఎందుకంటే, ఇందులో ఎటువంటి పెద్ద సర్జరీ ఉండదు. దీంతో ఈ శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు.

ఫ్లిప్‌కార్ట్ సెల్లర్ కాన్క్లేవ్ 2024 తెలంగాణలోని విక్రేతలు సిద్ధం

హైదరాబాద్, ఆగష్టు 29 :హైదరాబాద్‌లో జరిగిన ఆన్-గ్రౌండ్ సెల్లర్ కాన్క్లేవ్‌లో 200 మంది వినూత్నమైన విక్రేతలు పాల్గొన్నారు ఇంటరాక్టివ్ సెషన్‌లలో పాల్గొన్న సెల్లర్లు , మెరుగైన పరిజ్ఞానం పొందారు, వినియోగదారుల ప్రాధాన్యతలను అన్వేషించడం, కొనుగోలు పోకడలు పండుగ సీజన్ సంసిద్ధత కోసం వ్యూహాత్మక వృద్ధి ప్రణాళికలు అన్వేషించారు. భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, స్థానిక పారిశ్రామికవేత్తలకు సాధికారత అభ్యున్నతి కల్పించాలనే తమ దేశవ్యాప్త ప్రయత్నంలో భాగంగా తెలంగాణ, హైదరాబాద్‌లో ప్రభావవంతమైన అమ్మకందారుల సమ్మేళనాన్ని నిర్వహించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సమ్మేళనం లో మార్కెట్ డైనమిక్స్, కస్టమర్ ప్రాధాన్యతలు వ్యూహాత్మక వృద్ధి అవకాశాలపై అవగాహనను పెంపొందించడానికి రూపొందించిన విజ్ఞాన సదస్సులలో పాల్గొనడానికి 200 మంది విభిన్నమైన విక్రేతలు సమావేశమయ్యారు. ది బిగ్ బిలియన్ డేస్ యొక్క 11వ ఎడిషన్‌కు ముందు నిర్వహించబడిన ఈ సెల్లర్ కాన్క్లేవ్, రాబోయే పండుగ సీజన్‌లో రాణించేలా అమ్మకందారులను అధునాతన సాధనాలు, నైపుణ్యాలు జ్ఞానంతో సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం విస్తరించిన నెట్‌వర్కింగ్ అవకాశాలను అందించింది, విక్రేతలు ఫ్లిప్‌కార్ట్ మధ్య సహకారాన్ని అందించింది. అదనంగా, విక్రేతలు తమ ఆన్‌లైన్ కార్యకలాపాలను మెరుగుపరుచుకోవడానికి తమ పోటీతత్వాన్ని పెంపొందించుకోవడానికి రూపొందించిన అధునాతన విశ్లేషణ సాధనాలు, డేటా ఆధారిత నిర్ణయాత్మక ప్రక్రియలను పరిచయం చేయడంతో ఆవిష్కరణపై ఫ్లిప్‌కార్ట్ దృష్టి సారించింది. పండుగ సీజన్‌లో కస్టమర్ల పెరుగుతున్న డిమాండ్‌లను తీర్చడానికి ప్లాట్‌ఫారమ్ యొక్క లాజిస్టికల్ సామర్థ్యాలను ఉపయోగించుకునేలా విక్రేతలను ప్రోత్సహిస్తుంది.కాన్క్లేవ్ మొత్తం, విక్రేతలు తమ ఆన్‌లైన్ కార్యకలాపాలను మెరుగుపరుచుకోవడంలో విలువైన పరిజ్ఞానం పొందారు. సమాచార నిర్ణయం తీసుకోవడానికి ఫ్లిప్‌కార్ట్ యొక్క అధునాతన విశ్లేషణ సాధనాలను ఉపయోగించారు. తమ విక్రేతల వ్యవస్థాపక స్ఫూర్తికి మద్దతునందించటంతో పాటుగా ఆవిష్కరణలను పెంపొందించాలనే ఫ్లిప్‌కార్ట్ యొక్క విశాలమైన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం తమ వ్యాపార ప్రయత్నాలలో శ్రేష్ఠతను సాధించడానికి వారికి సాధికారత కల్పిస్తుంది, హైదరాబాద్ కాన్క్లేవ్ విజయవంతమైన నేపథ్యంలో, ఫ్లిప్‌కార్ట్ సెల్లర్ హబ్ అదనపు నగరాల్లో ఇలాంటి ఈవెంట్‌లను నిర్వహించడం ద్వారా ఈ ఊపును కొనసాగిస్తుంది. ఈ-కామర్స్‌లో అభివృద్ధి చెందడానికి సమర్థతలను సృష్టించేందుకు విక్రేతలను సన్నద్ధం చేయడానికి ఫ్లిప్‌కార్ట్ కొనసాగుతున్న ప్రయత్నాలలో ఈ సదస్సులు భాగం.

ఏపీలో మద్యం విధానం రూపకల్పనకు కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు

అమరావతి, ఆగష్టు 29 : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నూతన మద్యం విధానం రూపకల్పనకు కేబినెట్ సబ్‌కమిటీ ని ఏర్పాటు చేసింది. ఐదుగురు మంత్రులు కొల్లురవీంద్ర గొట్టిపాటి రవికుమార్, సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, కొండపల్లి శ్రీనివాస్‌తో కూడిన సబ్‌కమిటీని నియమించింది.

ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న మద్యం విధానంపై కమిటీ సమీక్షించనుంది. అదేవిధంగా వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం విధానాలపై అధ్యయనం చేయనుంది. వివిధ వర్గాల అభిప్రాయాలు సైతం సేకరించనుంది. ఇప్పటికే అధికారులు ఇచ్చిన నివేదికను సబ్‌కమిటీ పరిశీలించనుంది.గత వైసీపీ పాలనలో జే బ్రాండ్ పేరిట విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను జరిపిందని, కల్తీ మద్య ంను విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిందని ఎన్నికల సమయం లో టీడీపీ కూటమి సభ్యులు విస్తృతంగా ఆరోపణలు చేశారు. తాము అధికారంలోకి వస్తే మొత్తం నూతన మద్యం పాలసీని తీసుకువస్తామని ప్రకటించారు. దానికి అనుగుణంగా ఇప్పటికే అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకున్న ప్రభుత్వం మరోమారు మంత్రులతో ఏర్పాటుచేసిన సబ్‌కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా తుది విధానాన్ని ప్రకటించే అవకాశముంది.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.